RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY    తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 88 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | ఆదివారం, సెప్టెంబర్, 21, 2025 | పేజీలు : 8  వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 88 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Sunday, September,21, 2025 | PAGES : 8  RS : 4 /- |





## భారత్ మాపై దాడి చేస్తే...

### సౌదీ అరేబియాపై

# దాడి చేసినట్టే!

- పాకిస్థాన్, సౌదీ అరేబియా మధ్య కీలక రక్షణ ఒప్పందం

ఢిల్లీ,: అంతర్జాతీయ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఒకవేళ భారత్ తమపై సైనిక దాడికి పాల్పడితే, కొత్త రక్షణ ఒప్పందం ప్రకారం సౌదీ అరేబియా తమకు అండగా నిలుస్తుందని పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రియాద్‌లో పాకిస్థాన్, సౌదీ అరేబియాల మధ్య కుదిరిన నూతన భద్రతా ఒప్పందం ఇరు దేశాల మధ్య సైనిక సహకారాన్ని కొత్త శిఖరాలకు చేర్చింది. ఈ ఒప్పందం ప్రకారం, ఏ ఒక్కదేశంపై దాడి జరిగినా అది రెండు దేశాలపై జరిగిన దాడిగా పరిగణిస్తారు. శుక్రవారం ఒక పాకిస్థానీ న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ విషయాన్ని ధృవీకరించారు. "ఇందులో ఎలాంటి సందేహం లేదు. పాకిస్థాన్‌పై దాడి జరిగినా, సౌదీ అరేబియాపై దాడి జరిగినా మేమిద్దరం కలిసి సంయుక్తంగా ప్రతిఘటిస్తాం.



# నేడు సూర్యగ్రహణం

### భారత్‌లో కనిపించని ప్రభావం

హైదరాబాద్, తెలంగాణ దిశ : సూర్యగ్రహణాలు ఎల్లప్పుడూ అమావాస్య రోజులలోనే సంభవిస్తాయి, కానీ ఈసారి అది సర్వ పిత్రు అమావాస్య నాడు సంభవిస్తుంది. జ్యోతిషశాస్త్రం ప్రకారం, సూర్యగ్రహణానికి 12 గంటల ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరం రెండవ మరియు చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం నాడు సంభవిస్తుంది. ఇది పాక్షిక సూర్యగ్రహణం, గ్రహణానికి కొద్దిసేపటి ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. సూతక కాలంలో ఎటువంటి శుభ కార్యాలు చేయకూడదు. సూతక కాలంలో గర్భిణీ స్త్రీలు, పిల్లలు,వృద్ధులు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. సూర్యగ్రహణాలు గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తాయి, ఇది వారి పిల్లలపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది.



## భారతీయులకు పిడుగులాంటి వార్త

### హెచ్-1బీ వీసాదరఖాస్తు రుసుం

# లక్ష డాలర్లు

వాషింగ్టన్: అమెరికా లో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు పిడుగులాంటి వార్త. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్-1బీ వీసాపై కీలక నిర్ణయం తీసుకున్నారు. హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఇక మీదట అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కొక్క వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు యూఎస్ కామర్స్ సెక్రటరీ హెూవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు.






### ఎవరెంత రెచ్చగొట్టినా

# నేను రెచ్చిపోను

### కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు

వరంగల్, తెలంగాణ దిశ: రాష్ట్రాన్ని నాశనం చేసిందే బీఆర్ఎస్ అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. వేలేరు మరియు ధర్మసాగర్ మండల కేంద్రాలలోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నన్ను రాజీనామా చేయమనే హక్కు బీఆర్ఎస్ కు లేదని, ఆనాడు బీఆర్ఎస్ లో చేరిన 36 మంది ఎమ్మెల్యేలు ఎందుకు రాజీనామా చేయలేదో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. అయినా నేను ఎందుకు రాజీనామా చేయాలి,





### విదేశాలపై ఆధారపడడమే

# పెద్ద తప్పే

- అదే మనకు అతిపెద్ద శత్రువు
- విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం
- ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

గాంధీనగర్, : హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.




### రహదారి భద్రత పేరిట

# ప్రజలపై భారమా

### వాహనాలు కొంటే పన్ను వేయడమా

### రేవంత్సర్కార్ తీరుపై మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్, తెలంగాణ దిశ : పెరిగిపోతున్న ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలిస్తే వాటిని అమలు చేయాల్సింది పోయి, వాహన కొనుగోలుదారులపై భారం మోపడం దారుణమని కెటిఆర్ మండిపడ్డారు. ఇది ముఖ్యమంత్రి ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి రోడ్ సేఫ్టీకి నిధులు కేటాయించి భద్రతా ప్రమాణాలను పెంచకుండా ఇలా అమాయక ప్రజలపై భారం మోపడం అత్యంత దారుణం అని కేటీ-ఆర్ మండిపడ్డారు.



### కాంగ్రెస్ కు వరుస

# కష్టాలు

### గులాబీ సమస్యలే శ్రీరామరక్ష

హైదరాబాద్, తెలంగాణ దిశ :తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల్లో ఉంది. ప్రజా సమస్యలను పరిష్కరిచడంలో అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్, గ్రూప్-1 రిక్రూట్‌మెంట్, యూరియా కొరత, బీసీ రిజర్వేషన్, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఇష్యూ వంటి సమస్యలు ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి. ఈ సమస్యలు విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే వారి కోసం పోరాడి వారి మద్దతు పొందాల్సిన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం సైలెంట్ గా ఉంటోంది. రాజకీయ అంశాలపై మాత్రమే ప్రకటనలు చేస్తోంది. ప్రజా సమస్యలపై స్పందించడం మానేసింది. తెలంగాణలో ూఅ, ూు, ఃఅ, ఇఃఅ, మైనారిటీ విద్యార్థులకు అందించే రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీ పథకానికి సుమారు రూ.8,000 నుండి 10,000 కోట్ల డ్యూస్ చెల్లించలేదు. దీంతో ప్రైవేట్ డిగ్రీ, ఖ,ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్లు కాలేజీలు మూసివేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. మరో వైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షల్లో ప్రొసీజరల్ ఇర్రెగ్యులారిటీలు,వాల్యుయేషన్ ఎర్రర్స్ కారణంగా తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 9, 2025న మెయిన్స్ రిజల్ట్స్, జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను క్యాన్సిల్ చేసింది. 2024 ఫిబ్రవరి నోటిఫికేషన్‌లో 563 పోస్టులకు ప్రిలిమ్స్ పూర్తి చేసిన అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను మాన్యువల్‌గా రీ-ఎవాల్యుయేట్ చేయాలని ఆదేశించింది. దీనిపై నిరుద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. 2025 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణలో యూరియా కొరత తీవ్ర సమస్యగా మారింది.ఎక్కడ చూసినా రైతుల క్యూలు కనిపిస్తున్నాయి.



### రాజకీయ వ్యభిచారి సీఎం రమేష్

### పెట్టిన అక్రమ కేసులకు

# భయపడేది లేదు

### బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్

హైదరాబాద్, తెలంగాణ దిశ : రాజకీయ వ్యభిచారి సీఎం రమేష్‌పెట్టిన అక్రమ కేసులకు భయపడేది లేదు అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ తేల్చిచెప్పారు. తెలంగాణ ఉద్యమం లో 172 కేసులు.. ఆరు నెలలు జైలుకు పోయిన నిఖార్సైన ఉద్యమకారుణ్ణి నేను అని ఆయన స్పష్టం చేశారు.గతంలో బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్‌పై సీఎం రమేష్ చేసిన ఆరోపణలు ఖండిస్తూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమా ర్‌పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణలో భాగంగా హైదారాబాద్‌లోని తన నివాసం నుండి పోలీస్ స్టేషన్‌కు బయల్దేరారు.ఈ సందర్భం గా కిశోర్ మాట్లాడుతూ.. రాజకీయ వ్యభిచారి సీఎం రమేష్ నా మీద అక్రమ కేసు పెట్టాడు. కేటీఆర్ గురించి అసత్య ఆరోపణ లు చేసిన సీఎం రమేష్ వ్యాఖ్యలను ఖండిస్తూ నేను మాట్లాడినందుకు జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్లో నాపై కేసు నమోదు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుమ్మక్కయి ఎన్ని కేసులు పెట్టినా మీకు భయపడేది లేదు. మా పార్టీ నాయకుల గురించి పిచ్చిపిచ్చి వ్యాఖ్యలు చేస్తే సీఎం అయినా, ఎంపీ అయినా తప్పకుండా తిప్పికొడతాను మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తేల్చిచెప్పారు.

# డాక్టర్ ఏఎస్ రావు పురస్కార మండలి ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్ రావు విగ్రహావిష్కరణ







**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ)** :ప్రముఖ అణు శాస్త్రవేత్త, దర్శానికుడు, మానవతా వాది పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్ రావు 111వ జయంతి సందర్భంగా శనివారం డాక్టర్ ఏఎస్ రావు పురస్కార మండలి ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఈసీఐఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏఎస్ రావు కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ ఏఎస్ రావు ఎలక్ట్రానిక్స్ రంగ అభి వృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. ఆయనను నేటి యువత ఆదర్శప్రాయంగా తీసుకుని దేశాభివృద్ధి కి తమవంతు కృషిచేయాలని కోరారు. ఈసీఐఎల్ చేస్తున్న అనేక ప్రగతి కార్యక్రమాలను విశదీకరించారు. డాక్టర్ ఏఎస్ రావు పురస్కార మండలి ఏఎస్ రావు ఆశయాలకు అనుగుణంగా విద్యారంగంలో చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. పురస్కార మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ సి. నాగేశ్వరరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విద్యార్థులకు, అధ్యాపకులకు ఏఎస్ రావు పురస్కార మండలి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పురస్కార మండలి ప్రాంగణంలో ఒక సైన్స్ మ్యూజియం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దీనికి ఈసీఐఎల్ యాజమాన్యం ముందుకువచ్చి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఇందుకు అనురాగ్ కుమార్ సుముఖతను వ్యక్తం చేసారు. సాధ్యమైనంత సహాయాన్ని అందచేస్తామని చెప్పారు. పురస్కారమండలి కార్యదర్శి రామరాజు మాట్లాడుతూ గత 36 సంవత్సరాల నుండి మండలి చేపడుతున్న కార్యక్రమాలను తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో న్యూ క్లియర్ ఇంధన సంస్థ పూర్వ ఎగ్జిక్యూటివ్ అధికారి, ఏఎస్ రావుతో కలసి పని చేసిన బలరాం మూర్తి పాల్గొని ఏఎస్ రావుతో తమకున్న సంబంధాన్ని గుర్తు చేశారు. తొలుత మండలి ఉపాధ్యక్షులు డాక్టర్ జివి. ఆర్ కె. చౌదరి స్వాగతోపన్యాసం చేశారు. డాక్టర్ ఏఎస్ రావుతో పరిచయమున్న వారెందరో కలసి తెలుగు భాషలో రచించిన ఏఎస్ రావు జీవిత చరిత్ర పుస్తకాన్ని ముఖ్య అతిధి ఆవిష్కరించారు. కార్యక్రమంలో విగ్రహ దాత కె. విజయకుమార్ వర్మను, విగ్రహ శిల్పి డాక్టర్ బసవరాజును ఘనంగా సత్కరించి గౌరవించారు. పురస్కార మండలి అభివృద్ధికి తోడ్పడిన వారందరినీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పురస్కార మండలి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, డాక్టర్ ఏఎస్ రావు నగర్ హౌసింగ్ సొసైటీ పాలక మండలి సభ్యులు, ఈసీఐఎల్ అధికారులు, విద్యావేత్తలు పాల్గొని డాక్టర్ ఏఎస్ రావు పురస్కార మండలి ఏఎస్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏంతో అభినందనీయమని అన్నారు. పురస్కారమండలి జాయింట్ సెక్రటరీ చంద్రశేఖరం సభకు వందన సమర్పణ చేశారు.

# లబ్ధిదారుడికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

## - కాంగ్రెస్ పార్టీ నిజాంపేట్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20, తెలంగాణ దిశ)** :జీడిమెట్లకు చెందిన చిలుకూరి యాదగిరికి శనివారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా రూ. 60 వేల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని యాదగిరి సంప్రదించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ధమని శ్రావణ్ కుమార్, 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపిలేని వర్షాలతో కాలనీలు ముంపుకు గురి కాకుండా చర్యలు

## - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**కుషాయిగూడ, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ)** :వరుసగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలతో కాలనీలు వరద ముంపుకు గురికాకుండా ఉండేందుకుగాను అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పోచమ్మ గుడి మెయిన్ రోడ్డుపై శనివారం వరద నీటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మతు పనులను ఆయన సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీఐఎల్ టిఐఎఫ్ఆర్ గ్రౌండ్ నుంచి గత నాలుగు రోజులుగా వస్తున్న భారీ వరద నీళ్లు సాయి నగర్, కృష్ణారెడ్డి, బంజారా కాలనీ, నాగార్జున నగర్ ఫేస్ 1, శివ సాయి నగర్, మీనాక్షి నగర్, లక్ష్మీ నరసింహ కాలనీ తదితర కాలనీలను ముంచెత్తి స్థానిక కుటుంబాలు ఇబ్బందులు పడిన విషయమై ఆవేదన వ్యక్తం చేశారు. ఈసీఐఎల్ చౌరస్తా నుంచి కుషాయిగూడ మీదుగా అదే విధంగా ఈసీఐఎల్ టీఐఎఫ్ఆర్ గ్రౌండ్ లో నుంచి వస్తున్న వరద నీళ్లు సాయి నగర్ మీదుగా పోచమ్మ గుడి వద్ద ప్రధాన రహదారి మలుపు వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైను మరమ్మతులకు గురి కావడం మూలంగా వరద నీళ్లు వెనక్కి తన్నుతూ కాలనీలను ముంచేత్తుతుందని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు. పోచమ్మ గుడి వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుంచి వరద సాఫీగా కాప్రా నాగారం చెరువుల మధ్య నాలా లోకివెళ్లేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సాయి నగర్ అధ్యక్ష, కార్యదర్శులు సారా వినోద్ కుమార్, సింగిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోశాధికారి భళ్ళమూడి రవి ప్రసాద్, ఆలయం అధ్యక్షుడు గోపాల కృష్ణ రాజు, చాడ నర్సింహారెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి, వెంకటేష్, బలేశ్ స్థానిక నాయకులు సారా అనిల్ కుమార్, గంపా కృష్ణ, శ్రీనివాస్ గౌడ్, జై కృష్ణ, శేఖర్, బాలాజీ, ప్రసాద్, రెడ్డి , చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి ఆర్డీఓ కార్యాలయం ఎదుట వికలాంగుల నిరాహార దీక్ష





**నేరేడ్ మెట్, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ)** :వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్ పిఆర్ డి) ఆధ్వర్యంలో నేరేడ్ మెట్ లోని మల్కాజిగిరి ఆర్డీఓ కార్యాలయం ఎదుట శనివారం వికలాంగుల పెన్షన్ రూ. 6 వేలకు పెంచాలని కోరుతూ వికలాంగులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలకు సిపిఎం జిల్లా కార్యదర్శి సత్యం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ పిఆర్ డి రాష్ట్ర అధ్యక్షుడు కె. వెంకట్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు వికలాంగుల పెన్షన్ ను రూ. 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చిందన్నారు. అదే విధంగా వృద్ధులు, వితంతువులతో పాటు మిగతా చేయూత పెన్షన్లను రూ. 2016 నుండి రూ. 4016 లకు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతుందన్నారు. కానీ పెన్షన్ల పెంపు విషయంలో ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. పెన్షన్ పెంచకుండానే ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్లలో 1.92 మంది పెన్షన్స్ 21 నెలల కాలంలో రద్దు చేశారని అన్నారు. 2023 డిసెంబర్ నెలలో ప్రజాపాలన పేరుతో కొత్త పెన్షన్ల కోసం ప్రభుత్వం లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తే 24.85 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. 21 నెలల నుండి కొత్త పెన్షన్ల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. కొత్త పెన్షన్ల మంజూరు కోసం 21 నెలల నుండి అనేక పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. 2025-26 బడ్జెట్ లో నిధుల కేటాయింపులో ప్రభుత్వం చేయూత పెన్షన్ల కోసం అవసరమైన నిధులు కేటాయించలేదన్నారు. తక్షణమే పెన్షన్లను పెంచడంతోపాటు కొత్త పెన్షన్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దీక్షలకు సిపిఎం నాయకులు కోమటి రవి, గుంటి లక్ష్మణ్, చెన్నకేశవ మద్దతు ప్రకటించారు. దీక్షలో రమేష్, బాలయ్య, షైన్ బేగం, విజయలక్ష్మి, రజిత, షమ్షాద్, బ్రహ్మయ్య, కోటయ్య, శివ, రాజారావు, లింగయ్య, బాలమణి, వెంకటేష్, లింగ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ. 3.50 లక్షల చెక్కులు పంపిణీ

## - మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ)** :ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురికి రూ. 3.50 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శనివారం పంపిణీ చేశారు. షాపూర్ నగర్ లో ఈగ కిష్టయ్య, ఈగ రమ, మాదాస్ విజయ, పరుశ బాలమల్లేష యాదవ్, రూపావతి సాసుపల్లి, యేశాల కృష్ణవేణి, సింగిరెడ్డి రమాదేవి తదితరులు ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు అండగా మారిందన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాకు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికైనా ఖర్చులను సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్. బుచ్చిరెడ్డి, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, పెద్ద అంజి యాదవ్, బాల కృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా నాయకత్వమే సామాజిక ప్రగతికి ఆధారం

## -సైలెన్స్ రిట్రీట్ సెంటర్లో ఘనంగా జరిగిన "శివశక్తి లీడర్ షిప్ 'ప్రోగ్రాం






**హైదరాబాద్, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ)** : మహిళా నాయకత్వంతోనే సమాజంలో సుస్థిరమైన ప్రగతి సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు. శనివారం బీబీనగర్ మండలం మహదేవ్ పూర్ లోని బ్రహ్మ కుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్ ఆధ్వర్యంలో 'శివశక్తి లీడర్షిప్ అప్రోచ్' పేరుతో మహిళల కోసం నాయకత్వ లక్షణాలు పెంపొందించే వర్క్ షాప్- సదస్సు కార్యక్రమాలు నిర్వహించారు. విద్య వైద్య, సామాజిక రంగాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు ఆధ్యాత్మిక,మానసిక శక్తులను పెంపొందించుకొని అన్ని రంగాల్లో రాణించే విధంగా నైపుణ్యాలను పెంచుకునేందుకు ఇందులో ప్రాక్టికల్ గా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభతో సమాజంలో గుర్తింపు పొందిన మహిళ నాయకురాళ్లను ఈ సందర్భంగా సన్మానించారు. బ్రహ్మ కుమారీస్ అంతర్జాతీయ సంయుక్త అధ్యక్షురాలు బికె. సుధేశ్ దీదీ, తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికాగోయల్ ఆన్ లైన్ ద్వారా సదస్సులో ప్రసంగించారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలు నాయకత్వ నైపుణ్యాలను సమర్థంగా ప్రదర్శిస్తే అన్ని రంగాల్లో దేశం చక్కని ప్రగతి సాధిస్తుందని, ఈ ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించామని సైలెన్స్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బికె రాజకుమారి, బి.కె సునీత వివరించారు.

# డాక్టర్ ఏఎస్ రావు కు ఘనంగా నివాళులు






**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ)** : పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్ రావు (అయ్యగారి సాంబశివరావు) 111 వ జయంతి సందర్భంగా శనివారం డాక్టర్ ఏఎస్ రావునగర్ లోని ఆయన విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, కార్యదర్శి పెద్దాపురం కుమార స్వామి, నాయకులు బేతల బాలరాజు, ఎస్.ఎ. రహీమ్, మురళి పంతులు, మహేష్ గౌడ్, సింగారం రాజు, మనెమ్మ, కృష్ణ, మాట్లగిరి, ఊట్ల మొగులయ్య, సాయి రెడ్డి, యాకయ్య, వెంకట్ రాజు, భవాని నగర్ మొగులయ్య, శివ, సత్యనారాయణ, బసవయ్య, ప్రకాష్, రాజు గౌడ్, నాగపురి రాజు, తిరుమలయ్య, వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కాలనీల సమగ్రాభివృద్ధే ప్రజాపాలన లక్ష్యం

## - నెమలి అనిల్ కుమార్- బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం





**మల్లాపూర్, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ)** :మల్లాపూర్ డివిజన్ లోని భవాని నగర్ కాలనీలో ప్రధాన సమస్యగా ఉన్న బాక్స్ డ్రైన్ పనులు ఈరోజు ప్రారంభం అయ్యాయి. గత మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి వదిలేసిన బాక్స్ డ్రైన్ పనిని ప్రారంభించాలని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ గారు ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో కాప్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ ను గత జూలై 16న భవాని నగర్ కాలనీ వాసులతో కలిసి వినతి పత్రాన్ని అందచేసిన విషయం తెలిసిందే. దీనికి స్పందనగా శనివారం బాక్స్ డ్రైన్ పనులు ప్రారంభం అవ్వడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బాబా, నిర్మలదేవి, శ్రీమన్నారాయణ, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి వి. శ్రీనివాస్, సీనియర్ నాయకులు కె. సురేష్ గౌడ్, కె.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## బయటపడుతున్న అమెరికా అసలు రూపం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడు చూస్తుంటే అమెరికా అగ్రరాజ్య హోదాకు ఆశలు వదిలేసుకోకతప్పదా అనిపిస్తున్నది. ఆయన వలసదారుల కబంధ హస్తాల నుంచి అమెరికాను విముక్తి చేస్తానంటూ ఎడాపెడా జారీ చేస్తున్న ఉత్తర్వులు, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు ప్రపంచ దేశాలలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జన్మతహ పౌరసత్వం విషయంలో ఆయన తీసుకున్న నిర్ణయం కానీ, హెచ్1బి వీసాల విషయంలో అమలు చేస్తున్న ఆంక్షలు కానీ, ఇంకెంత మాత్రం ఇతర దేశాల నుంచి డాలర్ డ్రీమ్స్ తో అమెరికాకు వద్దామనుకునే వాళ్లను ఒకటికి పది సార్లు ఆలోచించేలా చేస్తున్నదనడంలో సందేహం లేదు. ఇక తాజాగా ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా పౌరులు ఆదాయపన్ను చెల్లించనవసరం లేదనీ, వారి ఆదాయపన్ను రద్దు చేస్తున్నాననీ ప్రకటించారు. అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక లోటును భర్తీ చేయడానికి ఆయన ఎంచుకున్న మార్గమే.. ఇతర దేశాలు అనివార్యంగా అమెరికాకు దూరం జరగక తప్పని పరిస్థితిలోకి వాటిని నెట్టేస్తున్నది. ఇంతకీ ఆ అమెరికన్లకు ఆదాయపన్ను రద్దు చేసి.. ఆ నష్టాన్ని పూడ్చుకునేందుకు ట్రంప్ తీసుకున్న నిర్ణయమేంటంటే ఇతర దేశాలపై భారీగా సుంకం వసూలు చేయాలని. అమెరిభారత్‌పై సుంకాల యుద్ధానికి దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, దాయాది దేశం పాకిస్థాన్‌తో మాత్రం వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఇందులో భాగంగా పాక్‌లో భారీ చమురు నిక్షేపాల వెలికితీతలో అమెరికా సాయపడుతుందని తెలిపారు. భారత నుంచి చేసుకునే దిగుమతులపై 25శాతం సుంకం ప్రకటిస్తూ డెడ్? ఎకానమీగా అభివర్ణించారు ట్రంప్?. రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తాను లెక్కచేయబోనని అంటూనే మన దాయాదితో ఒప్పందంచేసుకున్నారు. ఈ క్రమంలో అసలు పాక్?తో డీల్ వెనుక అమెరికా వ్యూహం ఏంటి? చైనా, భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలపై ఈ ఒప్పందం ప్రభావం ఉంటుందా? అసలు పాక్?లో ఉన్న ఆయిల్ నిల్వలు ఎంత? ఈ డీల్?తో భారత్ నష్టపోతుందపాకిస్థాన్?తో ట్రేడ్ డీల్ కుదుర్చుకున్న తర్వాత ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో భారత్?కు పాక్ చమురు విక్రయించొచ్చని అన్నారు. అయితే పాక్ గురించి ట్రంప్ ఎంత గొప్పగా మాట్లాడినా వాస్తవ పరిస్థితులు వేరేలా ఉన్నాయి. పాకిస్థాన్ వద్ద అంతగా చమురు నిల్వలు లేవు. యూఎస్ ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఈఐఏ), వరల్డ్ మీటర్ డేటా ప్రకారం 2016 నాటికి పాకిస్థాన్ వద్ద 353.5 మిలియన్ బ్యారెళ్ల చమురు నిల్వలు ఉన్నాయి. చమురు నిల్వలు ఎక్కువ కలిగి ఉన్న దేశాల్లో పాక్?ది 52వ స్థానం. ప్రపంచంలోని మొత్తం నిల్వలలో కేవలం 0.021శాతం చమురునే దాయాది దేశం కలిగి ఉంది. ప్రస్తుతం పాక్?కు రోజుకు దాదాపు 5,56,000 బ్యారెళ్ల చమురు అవసరం. అయితే పాకిస్థాన్ రోజువారీ చమురు ఉత్పత్తి దాదాపు 88,000 బ్యారెళ్లు. ఇది జాతీయ వినియోగం కంటే చాలా తక్కువ. దీంతో దాదాపు 85శాతం చమురును పాక్ దిగుమతి చేసుకుంటోంది. అయితే పాక్?లోని సింధూ బేసిన్‌లో ఇటీవలే భౌగోళిక సర్వే జరిగింది. అక్కడి నీటి అడుగున చమురు, గ్యాస్ నిల్వలను గుర్తించినట్లు తెలుస్తోంది. ఒకవేళ అక్కడి చమురు వెలికితీస్తే వెనిజులా, సౌదీ అరేబియా, ఇరాన్ తర్వాత ప్రపంచంలోని ఎక్కువ చమురు నిల్వలు ఉన్న దేశంగా పాక్ ఉండొచ్చని సమాచారం. అందుకే ట్రంప్ దాయాది దేశంతో డీల్ కుదుర్చుకున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. యూఎస్– పాక్ ఒప్పందం కుదరడానికి బీజం ఈ ఏడాది జూన్?లోనే పడింది. పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్?ను ట్రంప్ విందుకు ఆహ్వానించారు. అలాగే 2025 జులై 26న పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ కూడా అమెరికా విదేశాంగ కార్యదర్శ మార్కో రూబియోను కలిశారు. దీంతో నెల రోజుల క్రితమే యూఎస్– పాక్ ట్రేడ్ డీల్?కు బీజం పడిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే పాకిస్థాన్?తో ఈ చమురు ఒప్పందాన్ని ట్రంప్ కుదుర్చుకోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఎందుకంటే ట్రంప్ ఏదైనా దేశంతో అంత ఈజీగా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోరు. అమెరికా అధ్యక్షుడి నిర్ణయం ఆ దేశ ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తుందని వాదనలు వినిపిస్తున్నాయి. ప్రాంతీయ, భౌగోళిక రాజకీయాల్లో అనేక లక్ష్యాలను చేధించే వ్యూహం అని చెబుతున్నారు. యూఎస్– పాకిస్థాన్ కలిసి పాక్ లోని విస్తారమైన చమురు నిల్వలను బయటకు తీస్తాయని ట్రంప్ ప్రకటించారు. పాక్?తో వాణిజ్యం ద్వారా ఆ దేశ చమురును కొల్లగొట్టేందుకు ఆయన ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. చమురును వెలికితీసే ప్రాజెక్ట్ అమెరికన్ కంపెనీని అప్పగించనున్నారు. పాకిస్థాన్ పరిమిత సాంకేతిక, ఆర్థిక సామర్థ్యం కారణంగా చమురును వెలికితీయలేకపోతోంది. అటువంటి పరిస్థితిలో పాక్?కు సహాయం చేసేందుకు అమెరికా ముందుకొచ్చింది. ప్రస్తుతం పాక్ 85 చమురు, 29 శాతం గ్యాస్?ను తమ అవసరాల కోసం దిగుమతి చేసుకుంటోంది. అందుకే అమెరికా సాయంలో తమ దేశంలోని చమురు నిల్వలను వెలికితీయాలని యోచిస్తోంది. పాకిస్థాన్?లోని విస్తారమైన వనరులను (6–8 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు) విలువైనవిగా అమెరికా అంచనా వేసింది. ఇది ప్రపంచ ఇంధన మార్కెట్‌లో అమెరికా స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఉక్రెయిన్?లోని ఖనిజాలను ఆక్రమించిన తర్వాత, అమెరికా తర్వాత పాకిస్థాన్ అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అమెరికా మొదటి నుంచి ప్రపంచ ఖనిజ, ఇంధన వనరులపై నియంత్రణను కోరుకుంటున్న విషయం తెలిసిందే. చైనా–పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపీఈసీ) కింద పాక్?లో డ్రాగన్ 65 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెట్టింది. గ్వాదర్?లోని చమురు శుద్ధి కర్మాగారాలు, గ్యాస్ పైప్ లైన్లలోనూ చైనా ఇన్వెస్ట్ చేసింది. దీంతో పాకిస్థాన్ చైనాకు వ్యూహాత్మక భాగస్వామిగా మారింది. చైనా నుంచి జేఎఫ్–17 యుద్ధ విమానాలు, నావికాదళ నౌకలు, ఇతర ఆయుధాలను పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తోంది. పాక్?తో అమెరికా ఎంత స్నేహం చేసినా చైనాలా కుదరట్లేదు. దీంతో చమురు ఒప్పందం ద్వారా పాకిస్థాన్?ను పూర్తిగా చైనా శిబిరంలోకి వెళ్లకుండా నిరోధించాలని ట్రంప్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పాకిస్థాన్?ను ఈ ఒప్పందం ద్వారా తమ ఆధీనంలో ఉంచుకోవాలని అమెరికా భావిస్తున్నట్లు తెలుస్తోంది. డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి 'అమెరికా ఫస్ట్'అనే విధానానికి కట్టుబడి ఉన్నారు. భారత్?పై సుంకాలు, పాకిస్థాన్?తో చమురు ఒప్పందం ద్వారా ఆయన పలు లక్ష్యాలను పెట్టుకున్నారు. కానీ ప్రతీ సందర్భంలోనూ తమ దేశ ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తున్నారు. ఆయన పాకిస్థాన్?తో చేస్తున్న స్నేహం అమెరికా జాతి ప్రయోజనాల కోసమేనని వాదనలు ఉన్నాయి.

# డాక్టర్ ఏఎస్ రావు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ)** :విద్యార్థిగా ఎన్ని కష్టాలెదురైనా చదువే లక్ష్యంగా ఎదిగి దేశ ప్రతిష్ఠను పెంచే ఎన్నో బాధ్యతలు చేపట్టిన పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్ రావు అందరికీ ఆదర్శప్రాయుడని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ ఏఎస్ రావు 111వ జయంతి సందర్భంగా డాక్టర్ హెూమి జె బాబా కమ్యూనిటీ హాల్ లో డాక్టర్ ఏఎస్ రావునగర్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఎస్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈసీఐఎల్ వ్యవస్థాపకులుగా సంస్థ ప్రగతితోపాటు కార్మికుల శ్రేయస్సుకు ఎంతో ప్రాధాన్యమిచ్చారని అన్నారు. వ్యక్తిగా నిజాయతీ, నైతిక నిష్ఠలకు కట్టుబడి అందరి హృదయాలలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అదే విధంగా ఏఎస్ రావునగర్ కు ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. డాక్టర్ ఏఎస్ రావు బాటలో అందరూ ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత బేతి సుభాష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిజెపి నాయకులు కనుకుల రజనీకాంత్ రెడ్డి, సొసైటీ మాజీ కార్యదర్శి కె. సోమయ్య చారి, రంజనా మల్కటర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, నేమూరి మహేష్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారంలోని 307 సర్వే నంబర్ లో అక్రమ నిర్మాణాలను తొలగించాలి

### - రెవిన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశం





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలోని 307 సర్వే నంబర్ లో గల ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మల్కాజిగిరి ఆర్డీఓ, కుత్బుల్లాపూర్ తహాసీల్దార్లను ఆదేశించారు. శనివారం కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురవుతున్నందున జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ సిబ్బంది పైన ఉన్నదని అన్నారు. ఎంత ప్రభుత్వ భూమి ఉన్నది.? అందులో ఎన్ని అక్రమ నిర్మాణాలు జరిగాయని మల్కాజిగిరి ఆర్డీఓ శ్యాంప్రకాష్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓ మ్యాప్ ద్వారా ప్రభుత్వ భూమి, ఆక్రమణకు గురైన స్థలాల వివరాలను కలెక్టరుకు వివరంగా తెలియజేసారు. ప్రభుత్వ భూమిలోని అక్రమ నిర్మాణాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ భూమిని కాపాడేందుకు ప్రహారీని నిర్మించాలని అందుకు గాను పూర్తి వివరాలను తనకు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కుత్బుల్లాపూర్ ఎంఆర్ఓ సుజాత, డిప్యూటి ఎంఆర్ఓ మల్లికార్జున్, డిప్యూటి ఐఓఎస్ శ్రీనివాసచారి, ఆర్ ఐ కలీం, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ఆడ బిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు



**ఉప్పల్, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ)** :బతుకమ్మ పండుగ ప్రారంభం (ఎంగిలిపూల బతుకమ్మ) సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఆడ బిడ్డలందరికీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. పూలనే దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, తెలంగాణ ఆత్మగౌరవానికి, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిందని ఆయన అన్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై, ఉత్సవాల ముగింపు రోజైన 'సద్దుల బతుకమ్మ' దాకా తొమ్మిది రోజుల పాటు ఆడ బిడ్డలంతా ఆటా పాటలతో కోలాట చప్పట్లతో కలిసికట్టుగా జరుపుకునే బతుకమ్మ సంబరాలతో, తెలంగాణ వ్యాప్తంగా ప్రత్యేక పండుగ శోభ సంతరించు కుంటుందని అన్నారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వ వ్యాప్తంగా చాటుతుందని తెలిపారు.

# శాతవాహనలో నాక్ గుర్తింపు కొరకు సంస్థాగత అభివృద్ధి ప్రణాళిక పై వర్క్‌షాప్

కరీంనగర్:శాతవాహన విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాలులో నాక్ గుర్తింపు లో భాగంగా నాక్ సంచాలకులు డా. శ్రీరంగ ప్రసాద్ అధ్యక్షతన కార్యశాలను నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో నడిపించాలంటే జాతీయస్థాయి నాక్ గుర్తింపు అవసరమని దీనివల్ల విశ్వవిద్యాల య నాణ్యత పెరుగుతుందని అధ్యాపకులు మరింత పరిశోధన చేయడానికి తోడ్పడుతుందని ఈ కార్యశాల మరింత ఉపయోగకరంగా మార్చుకోవాలని అధ్యాపకులకు సూచనలిచ్చారు. కీలక ఉపన్యాసకులుగా విచ్చేసిన మౌలానా ఆజాద్ కేంద్రీయ విశ్వవిద్యా లయం అభ్యాస ఆచార్యులు డాక్టర్ రమ మాట్లాడుతూ విశ్వవిద్యాల యం సంస్థాగతమైన అభివృద్ధికై ప్రణాళికలు వేసుకోవాలని వాటి కొరకు కావలసిన మౌలిక విషయాలు నేర్చుకోవాలని, అభివృద్ధిపర మైన, దీర్ఘకాలిక లక్ష్యాలను ఉద్దేశాలను ధ్యేయాలను ఏర్పాటు చేసుకోవాలని, సంపూర్ణ విద్య కొరకు పాటుపడాలని నాక్ గుర్తింపుకై ఒక స్పష్టమైన ముందుచూపు ఏర్పాటు చేసుకొని స్థిరమైన అభివృద్ధి కొరకు పాటుపడాలని దీనికై అధ్యాపకులు చాలా శ్రమించాలని అన్నారు. మరొక కీలకఉపన్యాసకులుగా ఉస్మానియా రిటైర్డ్ ఆచార్య లు లక్ష్మీపతిరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు ఒక ఖచ్చితమైన దృక్పథంతో ప్రమాణాలతో, ప్రపంచ కీర్తి కొరకు, విద్య నైపుణ్యాలకై సృజనాత్మకతతో నాయకత్వ లక్షణాలను చదువు ద్వారా విద్యార్థుల కు పంపిణీ చేయడంతో పాటు మంచి విద్యార్థులను తయారు చేసుకోవడం కొరకు పాటుపడాలని నాణ్యమైన విలువలతో కూడిన పరిశోధనల కొరకు వివిధ పరిశ్రమల భాగస్వామ్యంతో ముందుకు సాగితేనేనాక్ గుర్తింపు వస్తుందని,మంచి పరిశోధన శాలలు, గ్రంథాలయాలు, నైపుణ్యవంతమైన అధ్యాపకులను తయారు చేసుకో వాలని ఎల్లప్పుడూ నవీకరణతో ముందుకు సాగాలని అన్నారు. విశ్వవిద్యాలయ నాక్ సంచాలకులు డా. శ్రీరంగ ప్రసాద్ మాట్లాడు తూ ఈ ఒకరోజు కార్యశాలను మరింత ఉపయోగకరంగా మార్చు కోవాలని అధ్యాపకులు నైపుణ్యాలు, అభ్యాసాలను పెంచుకోవాలని ఉద్దేశంతోఏర్పాటు చేశామని ఈ వనరులను సద్వినియోగం చేసుకో వాలని పిలుపునిచ్చారు.

# రాంపల్లిలో రెండు బైక్ లు ఢీ : ఇద్దరి పరిస్తితి విషమం

### - సకాలంలో అంబులెన్స్ లో అత్యవసర వైద్యం అందించిన కీసర 108 సిబ్బంది





**కీసర, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ)** :కీసర మం డలం రాంపల్లిలో సమీపంలో లక్కీ వైన్స్ దగ్గర రెండు బైక్ లు ఢీ కొన్నాయి. దీంతో ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. రాంపల్లికి చెందిన ఆంజనేయులు వయస్సు (64) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై నాగారం వైపు వెళ్తున్నారు. రాంపల్లి ఇందిరమ్మ కాలనీలో నివసించే శ్రీకాకుళం జిల్లాకు చెందిన బాలుడు కుమార్ (18) ఇందిరమ్మ కాలనీ నుండి రాంపల్లి వైపు వస్తున్నాడు. వీరు ఇరువురు ఎదురెదురుగా లక్కీ వైన్స్ దగ్గరకు రాగానే బలంగా ఢీ కొన్నారు. ఇద్దరు కింద పడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలోకి వెళ్లారు. వెంటనే స్థానికులు 108 అత్యవసర సేవలకు సమాచారం అందించారు.

సమాచారం అందుకున్న కీసర 108 సిబ్బంది ఈఎంటి చిత్రం రవి పైలట్, ప్రభాకర్ లు హుటహుటిన సంఘటన స్థలానికి చేరుకొన్నారు. అపస్మారకస్థితిలో ఉన్న వారిని వెంటనే అంబులెన్స్ లోకి తీసుకోని అత్యవసర వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఆక్సిజన్ సరఫరా చేస్తూ బీపీ లెవెల్ పడిపోకుండా ఉండటానికి గ్లూకోజ్ ద్రవాలు ఎక్కిస్తూ అత్యవసర ట్రీట్మెంట్ అందించారు. ప్రాణాలతో నగరంలో గాంధీ ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బందికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆంక్షలకు భయపడితే రూ.96 వేల కోట్ల భారం..!

అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని మొదలు పెట్టినప్పుడు.. ఉద్యోగాలను, తయారీని తిరిగి తమ దేశానికి తీసుకు రావడం, వాణిజ్య లోటును తగ్గించడం, ప్రపంచవ్యాప్తంగా పోటీ పడుతున్న అమెరికా కంపెనీలకు మరింత పారదర్శక వాతావరణాన్ని సృష్టించడం తన లక్ష్యమని చెప్పారు. అయితే, నెలల తరబడి చర్చల తర్వాత అమెరికా డిమాండ్లను నెరవేర్చేందుకు చాలా దేశాలు నిరాకరించడంతో, ఆయన వ్యూహం కఠినాత్మకంగా మారింది. అమెరికా కంపెనీలు చాలాకాలంగా వివిధ దేశాలలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. ట్రంప్ తన తొలి పదవీ కాలంలో చైనా ఎగుమతులపై సుంకాలను విధించినప్పుడు, బీజింగ్‌లో ఉన్న అమెరికా కంపెనీలు తమపై పడే ప్రభావాన్ని తగ్గించుకునేందుకు నానా తంటాలు పడ్డాయి. భారత్ అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదరకపోవడంతో అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ 25 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అలాగే రష్యా నుంచి చమురు దిగుమతులు చేసుకుంటే అదనంగా పెనాల్టీలు విధిస్తామని, వెంటనే రష్యా ఆయిల్ కొనుగోలు ఆపేయాలని హెచ్చరించారు. అయితే, రష్యా నుంచి తక్కువ ధరకే ఆయిల్ కొంటున్న భారత్ ఇప్పుడు ట్రంప్ బెదిరింపులకు భయపడి ఆపేస్తే భారీగా భారం మోయాల్సి వస్తుంది. ప్రతి ఏడాది రూ.96 వేల కోట్ల వరకు భారం పడుతుందిభారత్ నుంచి తమ దేశంలోకి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకాలు, అదనంగా జరిమానాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆగస్టు 1వ తేదీ నుంచే ఈ సుంకాలను అమలులోకి తీసుకొచ్చారు. అయితే, అదనంగా విధించే పెనాల్టీలపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు ఆపకపోతే భారీగా పెనాల్టీలు తప్పవని ట్రంప్ బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ట్రంప్ బెదిరింపులకు భారత్ భయపడి రష్యా చమురు దిగుమతులను తగ్గించుకున్నట్లయితే భారీగా భారం మోయాల్సి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. రష్యా చమురు దిగుమతులను తగ్గిస్తే ఇండియాపై ప్రతిసంవత్సరం 9–11 బిలియన్ డాలర్ల మేర అంటే సుమారు రూ.78000–96000 కోట్ల వరకు భారం పడవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద చమురు వినియోగదారు, దిగుమతిదారుగా భారత్ ఉంది. 2022లో రష్యా– ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైంది. ఆ తర్వాత రష్యా చమురుపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించాయి. ఈ క్రమంలో చమురు ఎగుమతులు పెంచుకునేందుకు రష్యా రాయితీలు ప్రకటించింది. ఈ పరిస్థితులను సద్వినియోగం చేసుకున్న భారత్ రాయితీ ధరలకే రష్యా నుంచి భారీగా చమురు దిగుమతి చేసుకుని గణనీయంగా లబ్ధి పొందింది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందు భారత చమురు దిగుమతుల్లో రష్యా చమురు వాటా 0.2 శాతం కంటే తక్కువే. కానీ, ఇప్పుడు అది 35–40 శాతానికి పెరిగింది. ఫలితంగా భారత దిగుమతి భారత్ గణనీయంగా తగ్గింది. రిటైల్ ఇంధన ధరలు, ద్రవ్యోల్బణం అదుపులో ఉండేందుకు దోహదపడింది. రష్యా నుంచి దిగుమతి అయిన రాయితీ క్రూడ్ ఆయిల్‌ను శుద్ధి చేసి, ఆ దేశంపై ఆంక్షలు విధించిన దేశాలకు భారత్ ఎగుమతి చేసింది. ఈ ద్విముఖ వ్యూహంతో భారత్ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు భారీగా లాభం పొందాయి. అయితే, ఇప్పుడు భారత వస్తువులపై 25 శాతం టారిఫ్ విధిస్తామని అమెరికా ప్రకటించింది. రష్యా ఆయిల్, ఆయుధాలు కొంటే అదనంగా పెనాల్టీలు వేస్తామని హెచ్చరించింది. ఈ 25శాతం సుంకాలు ఇప్పటికే నోటిఫై చేసింది. కానీ, పెనాల్టీల పై స్పష్టత లేదు. రష్యా చమురు నుంచి ఉత్పత్తి చేసే వాటి దిగుమతులపై 2026, జనవరి నుంచి యూరోపియన్ యూనియన్ నిషేధం విధించింది. ఈ నిర్ణయం భారత ఆయిల్ సంస్థలకు ఇబ్బందులు రెట్టింపు చేస్తుంది. గత సంవత్సరం ముడి చమురు దిగుమతులపై భారత్ 137 బిలియన్ డాలర్ల మేర ఖర్చు చేసింది. భారత్‌లోకి రోజుకు1.7–2 మిలియన్ బ్యారెళ్ల రష్యా ఆయిల్ దిగుమతి అయింది. ఇందులో రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా వాటానే 50 శాతంకంటే ఎక్కువ. అయితే రష్యా చమురు దిగ్గజం రాస్ నెస్ట్‌కు చెందిన నయారాపై ఐరోపా సమాఖ్య ఆంక్షలు విధించింది. ప్రస్తుతంఐరోపాకు అతిపెద్ద ఆయిల్ ఎక్స్‌పోర్టర్‌గా రిలయన్స్ ఉంది. 2024లో చూసుకుంటే రోజుకు సగటున 2లక్షల బ్యారెళ్లు, 2025 లోఇప్పటి వరకురోజుకు 1,85,000 బ్యారెళ్లను ఎగుమతి చేసింది. రష్యాచమురుతో రెండేళ్లలో రిలయన్స్ భారీగామార్జిన్లను పెంచుకుంది. అయితే, తాజా ఆంక్షలతో ఇతర మార్కెట్లపై దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ







## నాగారం సెరినిటిలో అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు

**నాగారం, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని నాగారం సెరినిటి పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత అన్నారు. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉందన్నారు. శనివారం నాగారం సెరినిటి పాఠశాల ప్రాంగణంలో బతుకమ్మ పండుగ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా నోముల వసంత మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు రంగురంగుల పూలతో, ఆటాపాటలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తారని అన్నారు. ప్రకృతికి, స్త్రీతత్వానికి ప్రతీక అయిన ఈ పండుగలో భాగంగా గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజిస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక గుర్తింపుకు బతుకమ్మ ప్రతీక అని అన్నారు.

బతుకమ్మ పండుగలో వివిధ రకాల పూలను (తంగేడు, గునుగు, చామంతి, బంతి పువ్వులు మొదలైనవి) పేర్చి బతుకమ్మను తయారు చేస్తారని, తొమ్మిది రోజులపాటు ప్రతి రోజు గౌరమ్మకు ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తామని అన్నారు. బతుకమ్మ మహిళల ఐక్యతకు, ఆనందానికి నిలువెత్తు నిదర్శనమన్నారు.

మహిళల ఆనందం, ఆధ్యాత్మికత, సాంస్కృతిక వైభవం కలిసిన ఈ పండుగను వెయ్యి ఏళ్ల నుంచే జరుపుకుంటున్నారని పండితులు చెబుతున్నారని అన్నారు. ఈ వేడుకలలో తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ ఏఎస్ రావు విగ్రహ రూపకర్త, ప్రఖ్యాత శిల్పి డాక్టర్ హెూతి బస్వరాజ్ కు ఘనంగా సన్మానం








**ఏఎస్ రావునగర్, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ) :** డాక్టర్ ఏఎస్ రావు విగ్రహ రూపకర్త,ప్రఖ్యాత శిల్పి డాక్టర్ హెూతి బస్వరాజ్‌ను శనివారం ఏఎస్ రావునగర్ లోని డాక్టర్ ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. ఈసీఐఎల్ వ్యవస్థాపకులు, ప్రముఖ శాస్త్రవేత్త, పద్మభూషణ్ డాక్టర్ ఎస్ రావు 111వ జయంతి సందర్భంగా డాక్టర్ ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ కార్యాలయం ప్రాంగణంలో డాక్టర్ ఏఎస్ రావు విగ్రహాన్ని ఈసీఐఎల్ చైర్మన్ అండ్ వేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ డాక్టర్ ఎస్ రావు కాంస్య విగ్రహాన్ని చూసి అక్కడి వారందరూ ప్రఖ్యాత శిల్పి డాక్టర్ హెూతి బస్వరాజ్ ను అభినందించారు.

ఈ సందర్భంగా శిల్పి డాక్టర్ హెూతి బస్వరాజ్ మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ ప్రముఖ శాస్త్రవేత్త అయ్యగారి సాంబశివరావు విగ్రహాన్ని తయారు చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఎన్నో విగ్రహాలను తయారు చేసినప్పటికీ ఒక మహనీయుడి విగ్రహాన్ని తయారు చేసే అదృష్టం తనకు దక్కడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ సందర్భంగా అవార్డు కౌన్సిల్ కార్యదర్శి రామారావు, డాక్టర్ నాగేశ్వం రావు చేతుల మీదుగా ఆయనను ఘనంగా సన్మానించారు.

### శ్రీనివాస టైపు రైటింగ్ ఇనిస్టిట్యూట్ అధినేత

## గుంటూరు శ్రీనివాస్ మృతి

**వేలాదిమంది విద్యార్థులకు శిక్షణను ఇచ్చిన శ్రీనివాస్...**

**- శోక సముద్రంలో బంధువులు, మిత్రులు**



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 20, (తెలంగాణ దిశ):** మిర్యాలగూడ అశోక్ నగర్ కు చెందిన గుంటూరు శ్రీనివాస్(45) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక చర్చి రోడ్డులో శ్రీనివాస టైపు రైటింగ్ ఇనిస్టిట్యూట్ పేరుతో రెండు శతాబ్దాలుగా వేలాదిమంది విద్యార్థులకు టైప్ రైటింగ్ లో శిక్షణ ఇచ్చారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గుంటూరు శ్రీనివాస్ నేత్రాలను ఆయన కుటుంబ సభ్యుల అనుమతితో డైమాండ్ నేత్ర నిధి ద్వారా సేకరించి హైదరాబాద్ అగర్వాల్ కంటి ఆస్పత్రికి అందించారు. శ్రీనివాస్ మృతిలో తల్లిదండ్రులు గుంటూరు అరుణ వెంకటేశ్వర్లు, సోదరులు గుంటూరు చంద్రశేఖర్, సుజాత, రామ్మోహన్, కోటేశ్వరి, బంధువులు శ్రవణ్ కుమార్, శ్రీదేవి దుఃఖ సముద్రంలో మునిగిపోయారు. ఎన్నో ఏళ్లుగా మిర్యాలగూడ చర్చి రోడ్డులో శ్రీనివాస టైప్ రైటింగ్ శిక్షణ కేంద్రం నిర్వహిస్తూ ఎలాంటి లాభ పేక్ష లేకుండా తక్కువ ఫీజుతో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేవారు గుంటూరు శ్రీనివాస్. లాభ నష్టాలను పట్టించుకోకుండా దాదాపు రెండు శతాబ్దాల పాటు టైప్ రైటింగ్‌శిక్షణ సంస్థను నిర్వహించారు. చదువు, ఉపాధి పేరుతో ఇతర నగరాలకు, దేశాలకు వెళుతున్న ఈ రోజుల్లో స్థానికంగా ఉంటూ పేద విద్యార్థులకు టైపు రైటింగ్ శిక్షణ ఇచ్చిన శ్రీనివాస్ ఆదర్శ ప్రాయుడని మిత్రులు మెరుగు విజయ్ మోహన్ కొనియాడారు. శ్రీనివాస్ వద్ద టైపు రైటింగ్ శిక్షణ పొందిన ఎంతోమంది విద్యార్థులు వివిధ స్థాయిలలో స్థిరపడ్డారని అన్నారు. ఈ నేత్ర దాన కార్యక్రమంలో శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో పాటు ఇంటర్నేషనల్ ఐ అండ్ ఆర్గాన్ డొనేషన్ చైర్మన్ మిట్టపల్లి విజయభాస్కరరావు, జిల్లా ఇంచార్జీ సామా శ్రీనివాస్, రాచకొండ శ్రీనివాస్, ఆలగడప మాజీ సర్పంచ్ వేనేపల్లి పాండురంగారావు, గుంటూరు చంద్రశేఖర్, రాము, నాగేశ్వరరావు, గుంటూరు జనార్ధన్, పాల్వాయి మధు, నేత్ర నిధి టెక్నీషియన్ బచ్చలకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. గుంటూరు శ్రీనివాస్ మిత్రులు శ్యామ్ సుందర్ రెడ్డి, సైదా శ్రీను, శంకర్, సైదులు, నవీన్, అంజి, జగదీష్, సతీష్, రమేష్, ముతాకర్, జానయ్య, హరి, నర్సింహ, పార్థివ్, ఇమ్రాన్, నాగయ్య, అన్ రెడ్డి, హేమాన్ హుస్సేన్, రామకృష్ణ, జానారెడ్డి, కృష్ణ, గురుబ్రహ్మ, నర్సింహ, శ్రీనివాస్, నర్సిరెడ్డి, వేణు, రవి, రవి కుమార్, సతీష్, షేక్ మస్తాన్, నాగేందర్, హనుమంత్, నాగరాజు, వెంకట్ రెడ్డి, తాయార్ అలీ, గిరి, వాసు తదితరులు గుంటూరు శ్రీనివాస్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

### దేశ ఆర్థిక వ్యవస్థపై

## ట్రంప్ సుంకాల పెంపు ప్రభావం



భారత ఎగుమతులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం అదనపు దిగుమతి సుంకం విధించాడు. పెనాల్టీని కూడా విధిస్తామని హెచ్చరిస్తున్నాడు. తన జోక్యం వల్ల కాల్పుల విరమణ జరిగిందని గతంలో పదేపదే చెప్పిన ట్రంప్, ఇప్పుడు రష్యా నుండి భారతదేశం ముడి చమురు దిగుమతి చేసుకోనని తనకు చెప్పినట్లు ప్రకటిస్తున్నాడు. దేశ సార్వభౌమత్వాన్ని అమెరికా అధ్యక్షుడు అగౌరపరుస్తుంటే, దేశభక్తి తమ పేటెంట్‌లాగా ప్రకటించుకునే కేంద్ర పాలకులు వారి అనుచర మీడియా, సోషల్‌మీడియా బృందాలు మౌన జపం చేస్తున్నాయి. గత ఆరు సంవత్సరాల క్రితం అమెరికాలోని హూస్టన్ లోని ఎన్‌ఆర్‌జి స్టేడియంలో 50 వేల మంది ప్రవాస భారతీయుల సమక్షంలో 'మై ఫ్రెండ్ డొనాల్డ్' అని గంభీరంగా ప్రకటించుకున్న మోడీ ఇప్పుడు నోరు విప్పడంలేదు. మన దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని కలిగించే సుంకాల పెంపు గురించి ప్రధాని, నిత్యం ఆయన జపంలో తరించే మన రాష్ట్ర పాలకులకు స్పందించడంలేదు.

అమెరికా అధ్యక్షుడుగా రెండవసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు యావత్తు ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయి. విద్యార్థుల వీసాతో మొదలుపెట్టి, దేశాల మధ్య యుద్ధాలను, కాల్పులను ఆపడం వరకు అన్నీ తానే చేసేస్తున్నాని ట్రంప్ పదేపదే చెబుతున్నారు. సోషలిస్టు వ్యవస్థకు ఎదురుదెబ్బ తగిలిన తర్వాత ప్రపంచంలో తన ఆధిపత్యానికి ఎదురులేదని అమెరికా భావించింది. అయితే ఏ దేశమైనా తమ ప్రయోజనాలకు ప్రధాన్యత ఇస్తుంది. అందుకే గత కొన్ని సంవత్సరాలుగా అనేక దేశాలు వివిధ కూటములుగా ఏర్పడి అమెరికాతో జోక్యం లేకుండానే వాణిజ్య ఒప్పందాలు చేసుకుటున్నాయి. ఈ పరిణామాలను అమెరికాలోని పాలకులు, కార్పొరేట్ శక్తులు సహించలేకపోతున్నారు. 'అన్నింటా అమెరికాయే ముందు' అనే కాలాన్ని తెస్తానని ఎన్నికల్లో గెలిచిన ట్రంప్ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నాడు. ఈ వైఖరిని చైనాతో పాటు అమెరికా పొరుగున వున్న కెనడా, అనేక చిన్న దేశాలు కూడా ప్రశ్నిస్తున్నాయి, ప్రతిఘటిస్తున్నాయి. మన దేశ పాలకులు మాత్రం దేశ ప్రతిష్టను, ఆర్థిక వ్యవస్థను కష్టాలకడలిలోకి నెడుతున్నారు.

డొంక తిరుగుడు వాదనలు: అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై సుమారు నాలుగు నెలలుగా మన దేశ పాలకులు, అధికారులు అమెరికాతో చర్చలు జరిపారు. మోడీతో ట్రంప్‌కు వున్న స్నేహ బంధంతో సానుకూల వాణిజ్య ఒప్పందం కుదరబోతోందని జులై 29 వరకు వివిధ రూపాల్లో ప్రచారం చేసుకున్నారు. ట్రంప్ కూడా ఇదే భావం కలిగించారు. అయితే జులై 30న 25 శాతం సుంకాన్ని పెంచుతూ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. కొన్ని దశాబ్దాలుగా ప్రపంచంలోని నిపుణులను చేరదీసి, శాస్త్ర పరిజ్ఞానం ద్వారా తక్కువ ఖర్చుతో సరుకులు ఉత్పత్తి చేసి, ప్రపంచమంతా అమ్ముకుని మదించిన అమెరికా కంపెనీల ముందు వందల సంవత్సరాల వలస పీడన నుండి విముక్తి పొందిన దేశాల కంపెనీల సరుకులు తట్టుకోగలవా? అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ దేశీయ కంపెనీలను కాపాడుకునేందుకు అనేక చట్టాలను రూపొందించుకుని సుంకాల వ్యత్యాసం పాటిస్తున్నాయి. ప్రపంచీకరణ దొంగ జపంతో ఈ దేశాల్లోకి దర్జాగా జొరబడిన అగ్రరాజ్యాల కంపెనీలు ఇప్పుడు పన్నుల సమానత్వం గురించి మాట్లాడుతున్నాయి. మన దేశంలోకి విదేశాల నుంచి వచ్చే సరుకులపై సగటున 17 శాతం దిగుమతి సుంకాన్ని ప్రభుత్వం విధిస్తోంది. అమెరికా లోకి దిగుమతి అయ్యే విదేశీ సరుకులపై ట్రంప్ రెండవసారి అధికారం చేపట్టే వరకు సగటున 3.3 శాతమే దిగుమతి సుంకాన్ని విధించేది. మా మీద మీరు ఎంత పన్ను వేస్తే మేము అంతే పన్ను వేస్తాం అని ట్రంప్ అంటున్నాడు. వినడానికి ఈ వాదన ఇంపుగా వున్నా దీని అసలు ఉద్దేశం మన వ్యవసాయరంగాన్ని కబళించడం. గత రెండు నెలలుగా అమెరికా మన దేశంతో 5 విడతలుగా ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు జరిపింది. ఈ చర్చల్లో భారత్‌లోని వ్యవసాయ, డెయిరీ రంగాలలోకి తమ కంపెనీలకు తలుపులు తెరవాలని అమెరికా డిమాండ్ చేయడం కీలకమైన అంశం. మన పాలకులకు కూడా రైతుల వ్యవసాయాన్ని కాపాడాలనే చిత్తశుద్ధి లేదు కాబట్టే గతంలో మూడు వ్యవసాయ నల్లచట్టాలు తెచ్చారు. దేశీయ కార్పొరేట్లకు అప్పగించాలనుకుంటున్న వ్యవసాయాన్ని అమెరికా కోరుకోవడంతో పాలకులు సందిగ్ధంలో పడ్డారు. కోట్లాది మంది జీవనోపాధితో ముడిపడిన ఈ రంగాల్లోకి అమెరికా కంపెనీలకు నేరుగా అనుమతి ఇస్తే రాజ్యాధికారానికి వచ్చే ముప్పు బిజెపి నేతలను కలవరపెడుతున్నట్లు వుంది. లసుంకాల పెంపు ప్రభావం: భారతదేశ వస్త్ర ఎగుమతుల్లో 28 శాతం అమెరికాకు వెళుతున్నాయి. అమెరికా సుంకాల పెంపువల్ల ఈ ఎగుమతులు తగ్గిపోతాయి. ఫలితంగా పత్తి ధరలు తగ్గిపోతాయి. ఇప్పటికే పత్తి రైతులు గిట్టుబాటు ధరల కోసం రోడ్డు ఎక్కుతున్నారు. ఈ సుంకాల పెంపువల్ల పత్తి సాగుపై తీవ్ర ప్రభావం పడుతుంది. భారతదేశ ఫార్మా ఎగుమతుల్లో 40 శాతం వాటా అమెరికాదే. 2025 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అమెరికాకు రూ.85 వేల కోట్ల విలువైన మందుల ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. ఈ పన్నుల పెంపు వల్ల మందుల పరిశ్రమలు సంక్షోభంలో పడిపోతాయి. కార్మికులు ఉపాధి కోల్పోతారు. మన రాష్ట్రంలోని అనకాపల్లి, విశాఖ, తిరుపతి లాంటి ప్రాంతాల్లో వేలాది ఎకరాలను ఈ మందుల కంపెనీలకు ప్రభుత్వం ఇచ్చింది. ఇప్పుడు ఈ పరిశ్రమలు తీవ్ర పోటీని ఎదుర్కోవలసి వస్తుంది. భారతదేశంలో తయారవుతున్న వాహన విడిభాగాల్లో 29.1 శాతం 2024లో రూ.19 వేల కోట్ల విలువైన వాహన విడిభాగాలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి అమెరికాకు రూ.54 వేల కోట్ల విలువైన స్టీల్, స్టీల్ ఉత్పత్తులు ఎగుమతి అయ్యాయి. ప్రస్తుత సుంకాల పెంపుదల వల్ల వీటి ఎగుమతి ఖర్చులు బాగా పెరుగుతాయి. దీంతో మన దేశంలోని వాహన విడిభాగాలు, స్టీల్, అల్యూమినియం కంపెనీలు మూత పడడం, వేతనాల కోత, పనిగంటల పెంపు లాంటి కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడే అవకాశాలు వున్నాయి. దేశంలో తయారవుతున్న సోలార్ ప్లేట్స్‌లో అత్యధిక భాగం 99 శాతం అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. గ్రీన్ ఎనర్జీ పేరుతో వేలాది ఎకరాలను సోలార్ కంపెనీలకు అప్పగిస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వం అమెరికా పన్నుల పెంపు వల్ల ఈ కంపెనీలకు ఆర్డర్లు తగ్గితే, లీజుకు భూములు ఇచ్చిన రైతుల పరిస్థితి ఏమిటో ఆలోచించాలి. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి జరిగిన ఐటీ (సాఫ్ట్‌వేర్) సర్వీసుల ఎగుమతుల్లో 54 శాతం వాటా అమెరికాదే.

ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో లాంటి దిగ్గజ పెద్ద కంపెనీలతో పాటు వేలాది చిన్న కంపెనీలు అమెరికాకు సాఫ్ట్‌వేర్ సేవలను అందిస్తున్నాయి. ఇప్పటికే ఈ రంగంలో వేతనాల కుదింపు, ఉద్యోగుల తొలగింపు కొనసాగుతుంది. అమెరికా ఐటి కంపెనీల్లో భారతీయులకు ఉద్యోగాలు ఇవ్వొద్దని ట్రంప్ బెదిరిస్తున్నాడు. ఈ సుంకాల పెంపు ప్రభావం ఈ రంగంపై తీవ్రంగా వుండబోతుంది.

# ఇందిరమ్మ జాబితాలో అనర్హులు..!



**అదిలాబాద్, తెలంగాణ దిశ:** తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి, ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు.అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు. దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు.ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్‌లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్‌గా తీసుకున్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు. కానీ తనిఖీల్లో బయటపడిన 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్‌మెంట్ వరకూ నిర్మించారని పేర్కొన్నారు. అధికారుల తనిఖీల ప్రకారం, పథకం కింద దశల వారీగా అనేక స్థాయిల్లో పరిశీలన, అనంతరం కలెక్టర్ ఆమోదం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని చోట్ల గల అలసత్వం వల్ల అనర్హులకు కూడా ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ అంశంపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటూ, పథకం నిజమైన అర్హుల చేతికి చేరేలా చర్యలు ముమ్మరం చేశారు.

# ఆర్‌టీసిలో ఆన్ కాల్ డ్రైవర్లు!

**- నియామకాలు లేకుండా దినసరి కార్మికులతో నెట్టుకొస్తున్న అధికారులు**

**- ప్రయాణికుల భద్రత గాలిలో దీపం**



గుంటూరు : ఆర్‌టిసిలో గత కొన్నేళ్లుగా నియామకాలు నిలిచిపోయాయి. ఆర్‌టిసిని పబ్లిక్ రంగ సంస్థ నుంచి ప్రభుత్వం పరిధిలోకి తీసుకున్న తరువాత అభివృద్ధి గురించి పాలకులు పట్టించుకోవడం మానేశారు. దాదాపు ఎనిమిదేళ్లుగా కొత్త బస్సులు లేవు. డ్రైవర్లు, కండక్టర్ల నియామకాల ఊసేలేదు. దీంతో ఆర్‌టిసి బస్సుల స్థానంలో అద్దె బస్సుల ఆధిపత్యం సంస్థలో పెరిగిపోతోంది. పరిమితికి మించి అద్దె బస్సులు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఉన్న సర్వీసుల్లో 30 శాతం అద్దె బస్సులు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టిసికి డ్రైవర్ల కొరత వెంటాడుతోంది. దీంతో రోజువారి వేతనంతో అప్పటికప్పుడు కాల్ డ్రైవర్లను నియమిస్తున్నారు. పనిచేస్తున్న డ్రైవర్లతో డబుల్ డ్యూటీలు చేయిస్తున్నారు. వారి ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిసినా శాశ్వత డ్రైవర్లు డబుల్ డ్యూటీలు చేయకతప్పడం లేదు. అయినా డ్రైవర్ల కొరత అధికంగా ఉండడంతో ఆర్‌టిసిలో కాల్ డ్రైవర్ల నియామకం గత కొంతకాలంగా కొనసాగుతోంది. లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు నడుపుకునే వారిని ఆహ్వానిస్తున్నారు. వారికి ఆర్‌టిసి బస్సులు అప్పగిస్తున్నారు. 50 నుంచి 70 మంది వరకు ప్రయాణించే ప్రయాణికుల భద్రతను ఫణంగా పెట్టి తాత్కాలిక ప్రాతిపదికన ఆన్ కాల్ డ్రైవర్లుగా పనిచేసేందుకు మీడియాకు ప్రకటనలు ఇస్తున్నారు. గత కొన్ని రోజులుగా గుంటూరు, పల్నాడు జిల్లాలోని వివిధ డిపోల నుంచి ఈ తరహా ప్రకటనలు ఎక్కువగా వస్తున్నాయి. వీటిపై పేపర్లకు, టివిలకు అధికారిక ప్రకటనలు ఇవ్వడం లేదు. కేవలం ప్రెస్‌నోట్ తరహా ప్రకటనలు మాత్రమే ఇస్తున్నారు. తాజాగా నర్సరావుపేట డిపో మేనేజరు ప్రకటనలో 'ఆర్‌టిసిలో ఆన్ కాల్ డ్రైవర్లుగా చేసేందుకు అప్లికేషన్లు తీసుకొంటున్నాం. డ్రైవర్‌గా చేరేందుకు 8వ తరగతి చదవి ఉండాలి. హెవీ వెహికల్ లైసెన్సు వచ్చి ఒకటిన్నర సంవత్సరం పూర్తయి ఉండాలి. ఎపిఎస్‌ఆర్‌టిసి నిబంధనల ప్రకారం డ్రైవింగ్ చేసిన వారికి ప్రతి రోజు రూ.800 జీతం. 12 గంటలు పని చేయాల్సి ఉంటుంది. అర్హతలు ఉన్నవారు ఫోన్ నెంబర్ చేసి వివరాలు తెలియజే యాలి'. అని ఉంది. వీరిని ఎప్పుడు అవసరమైతే అప్పుడు వినియోగిం చుకోవడం, ఆ తరువాత వారిని తొలగించడం పరిపాటిగా మారింది. తాత్కాలిక ప్రాతిపదికన దినసరి వేతనంతో గత కొన్ని నెలలుగా ఈ నియామకాలు కొనసాగుతున్నాయి.

కండక్టర్లు లేకుండా డ్రైవర్లకు టిమ్‌లు ఇచ్చి బస్సులను నడపడం, అలాగే నాన్ స్టాప్ బస్సులను పెంచి రూ.7 వేల నుంచి రూ.8 వేల వేతనంతో యువతీ యువకులతో రోజు కనీసం పది సర్వీసులకు టిక్కెట్లు కొట్టించడం గత కొంత కాలంగా ఆర్‌టిసిలో కొనసాగుతోంది. గ్యారేజిల్లో కూడా తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగులతోనే మరమ్మ తులు చేయిస్తున్నారు. నియామకాలు లేకుండా తాత్కాలిక వేతనాలతో ప్రగతి రథ చక్రాన్ని నడుపుతున్నారు.

# బీటెక్ రెండేళ్లు చదివాక బయటికి వెళ్లే అవకాశం!

**హైదరాబాద్, తెలంగాణ దిశ :** బీటెక్ కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించిన జేఎన్‌టీయూ రెగ్యులేషన్-25 ముసాయిదా సిద్ధం అయింది. ఈ సంవత్సరం సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్)పై ఇప్పటికే బీవోఎస్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్) సమావేశాలు ముగిసిన విషయం తెలిసిందే.కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలు : యూనివర్సిటీ అధికారులు, గుర్తింపు పొందిన కాలేజీల ప్రతినిధులతో పాటు ఐఐటీ, ఎన్‌ఐటీ, వివిధ పరిశ్రమల నిపుణుల సూచనల మేరకు వర్సిటీ అకడమిక్ అండ్ ప్లానింగ్ (డీఏపీ) అధికారులు గురువారం ముసాయిదాను సిద్ధం చేశారు. ఉపకులపతి టి.కిషన్‌కుమార్ రెడ్డి ఆమోదం మేరకు డీఏపీ డైరెక్టర్ వి.కామాక్షి ప్రసాద్ దీన్ని డీఏపీ వెబ్‌సైట్‌లో అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ ముసాయిదాపై కాలేజీల ప్రిన్సిపాళ్ల నుంచి సూచనలు, సలహాలకు శనివారం రాత్రి వరకు అవకాశం అచ్చారు. అనంతరం ఆర్-25 తుది నివేదిక తయారవుతుంది.ఇప్పటివరకు నాలుగు సంవత్సరాల బీటెక్ కోర్సులో 160 క్రెడిట్లు ఉండేవి. ప్రతి స్టూడెంట్‌కు తప్పనిసరిగా 160 రావాల్సిందే. అప్పుడే యూజీ పట్టా వస్తోంది. దీనిలో మార్పు చేస్తూ మొత్తం క్రెడిట్లను 164కు పెంచుతూ అందులో 4క్రెడిట్లకు మినహాయి ంపును ఇచ్చారు. అంటే 164లో160 క్రెడిట్లు వస్తే పట్టా సాధించవ చ్చు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ద్వితీయ, తృతీయ ఏడాదిలో ఉండే 4 నైపుణ్యాభివృద్ధి శిక్షణ సబ్జెక్టులకు ఒక్కోదానికి ఒక క్రెడిట్ ఇస్తారు.బీటెక్ రెండు సంవత్సరాలు చదివిన తరువాత కోర్సునుంచి బయటికి వెళ్లాలని అనుకుంటేఅవకాశం కల్పిస్తూ, రెండు సంవత్సరాలకు డిప్లొమా సర్టిఫికెట్ ఇస్తారు. తరువాత స్టూడెంట్? బీటెక్‌లో తిరిగి చేరాలని అనుకుంటే మొదట ప్రవేశించిన సంవత్సరం నుంచి ఎనిమిది సంవత్సరాలలోపు ఎప్పుడైనా మూడో ఏడాది నుంచి ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసే అవకాశం కల్పించారు.మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల (మూక్స్)ను స్టూడెంట్స్? ముందస్తుగానే పూర్తి చేసుకునే అవకాశం ఇచ్చారు. పర్యావరణశాస్త్రం, భారతీయ జ్ఞాన పద్ధతులు, భారత రాజ్యాంగం కోర్సులకు క్రెడిట్ ఇస్తున్నారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఒక సెమిస్టర్ ఎగ్జామ్? రాయలేకపోయిన స్టూడెంట్స్? తిరిగి పరీక్ష రాసుకునేందుకు సీబీటీ (కంప్యూటర్ ఆధారిత పరీక్ష)ను ప్రవేశపెట్టనున్నారు.ప్రతి కోర్సులో మైనర్ ప్రోగ్రామ్‌లు జత చేశారు. ఇంజినీరింగ్ రెండో సంవత్సరం నుంచే పరిశ్రమల స్థాపన దిశగా స్టూడెంట్స్?ను ప్రోత్సహించేలా స్టార్టప్‌లతో పాటు ఆంత్రప్రెన్యూర్‌షిప్ అవకాశాలను కల్పిస్తారు. గణిత ప్రయోగశాలలు సైతం ఏర్పాటు చేయనున్నారు.

**విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందం:**

తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల హైదరాబాద్?లోని జేఎన్?టీ యూనివర్సిటీ అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది.జర్మనీలో ఇంజినీరింగ్, ఎం.ఎస్.చేయడానికి, డ్యూయల్ డిగ్రీ, ఇంటిగ్రేటెడ్? ఇంజినీరింగ్ కోర్సులను అందించేందుకు జర్మనీలోని రెండు విశ్వవిద్యాలయాలతో జేఎన్‌టీయూ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు.బాడెన్ ఊటెన్ బర్గ్‌లోని కేఎఫ్‌ఆర్ యూనివర్సిటీ, హాసెన్ రాష్ట్రంలోని కాసెల్ యూనివర్సిటీ ప్రతినిధులతో జేఎన్టీయూ ఉపకులపతిటి.కిషన్ కుమార్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇంజినీరింగ్,ఎంటెక్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందేందుకు జేఈఈమెయిన్స్,ఎప్‌సెట్‌లలో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులు, సీబీఎస్‌సీ 12వ తరగతిలో అత్యుత్తమ జీపీఏ కలిగిన విద్యార్థులే అర్హులని రిజిస్ట్రార్ డాక్టర్ కేవీరావు ఈ మేరకు వెల్లడించారు.

# స్పాంజ్ పార్కుల ఆవశ్యకత..

వరంగల్, : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముంపు సమస్య అధికంగా ఉండటంతో.. రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపినట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. వరద నీరు వృథాగా పోకుండా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు 'స్పాంజ్ పార్కులను' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున, రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడానికి ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.స్పాంజ్ పార్కులు అనే ఆలోచన చెన్నై నగరం నుంచి ప్రేరణ పొందింది. సుమారు 11 ఏళ్ల క్రితం చెన్నై నగరాన్ని వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. రహదారులు, కాలనీలు, విమానాశ్రయం పూర్తిగా నీట మునిగి ఐదు, ఆరు రోజుల పాటు జనజీవనం స్తంభించింది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకొని, వరద ముంపును తగ్గించడానికి చెన్నైలో 57 స్పాంజ్ పార్కులను ప్రతిపాదించగా, ప్రస్తుతం 21 పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయి.స్పాంజ్ పార్కులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. వాటిలో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వరదల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తాయి. ఈ పార్కులలో నిల్వ ఉన్న నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుతుంది, తద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించవచ్చు. ఈ పార్కులను పచ్చదనంతో నిండిన ప్రాంతాలుగా అభివృద్ధి చేయవచ్చు.. ఇది నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. అంతే కాకుండా.. ఈ పార్కుల నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.. కానీ ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది.గ్రేటర్ వరంగల్ పరిధిలో 45 లోతట్టు ప్రాంతాలు.. అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 25 ప్రధాన రహదారులకు తరచుగా వరద ముంపు సమస్య ఉంది. ఇలాంటి ప్రాంతాల్లోనే స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు ఆదేశించారు. వరంగల్, హనుమకొండలోని కొన్ని కీలక ప్రాంతాలు, ఇక్కడ స్పాంజ్ పార్కులను ఏర్పాటు చేయాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు. కాజీపేట ఎన్‌ఐటీ, హనుమకొండ వడ్డేపల్లి సెంటర్, అదాలత్ సెంటర్, నక్కలగుట్ట, కేయూసీ కూడలి, హనుమకొండ చౌరస్తా, అలంకార్, వరంగల్‌లో ములుగురోడ్, ఎంజీఎం సెంటర్, కాశీబుగ్గ, వరంగల్ అండర్‌బ్రిడ్జి, హంటర్‌రోడ్, పాపయ్యపేట వంటి ప్రాంతాల్లో వీటిని నిర్మించనున్నట్లు తెలుస్తోంది.నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికే స్పాంజ్ పార్కు తరహాలో భారీ ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతోంది. ఇది 9/5 అడుగుల పొడవు, 6/4 అడుగుల వెడల్పుతో 228 క్యూబిక్ మీటర్ల లోతు ఉంటుంది. ఇలాగే హసన్‌పర్తి, చింతగట్టు, టేకులగూడెం,తరాలపల్లి విలీన గ్రామాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టులు మొదలయ్యాయి. ఈ నమూ నాను అనుసరించి, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్పాంజ్ పార్కుల ఏర్పాటుకు తగిన స్థలాలను గుర్తించాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్అధికారులను ఆదేశించారు. ఈ చర్యలతో వర్షాకాలంలో ప్రజలకు వరద కష్టాలు తీరుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

# వారసత్వంలో ప్రాచీన సాంస్కృతిక

**-నేతన్నలను వెలుగులోకి తెచ్చిన కవులు, రచయితలు**

**-దేశంలో రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత**



భారతదేశ వస్త్ర సంప్రదాయం ప్రపంచానికే పేరెన్నికగన్నది. ఇది మన ప్రాచీన సాంస్కృతిక వారసత్వంలో అంతర్భాగం. నేతన్నల జీవితాల్లోని వ్యధలను కథలు, నవలలు, సినిమాలు వెలుగులోకి తెచ్చిన దృష్టాంతాలు చాలానే వున్నాయి. సమాజంలోని చేనేత వృత్తి జీవితాలను స్థితిగతులను, మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా బలపడుతున్న స్థితిని 'ముత్యాల పందిరి' నవలలో పోరంకి దక్షిణామూర్తి మన కళ్లకు కడతారు. అలాగే 'మల్లేశం' సినిమాలో చేనేత జీవితాలకు అద్దం పడుతుంది. 'సచ్చేదాక సగం గుంత%ౌ% సచ్చినంక నిండు గుంత' వంటి సామెతలు చేనేత జీవిత అనుభవాల నుంచి వచ్చినవే. చిన్న చేపను పెద్ద చేప మింగినట్లుగా.. చేనేత మగ్గాలను మరమగ్గాలు మింగేశాయి. ఈ మర మగ్గాలను ఇప్పుడు ఆధునిక మగ్గాలు మింగేస్తున్నాయి. చేనేత కార్మికుల బతుకు దుర్భరంగా మారింది. 'కుమ్మరి వామిలో తుమ్మలు మొలిసెను/ కమ్మరి కొలిమిలో దుమ్ము పేరెను/ పెద్ద బాడిస మొద్దు బారినది/ సాలెల మగ్గం సడుగులిరిగినది/ చేతివృత్తుల చేతులిరిగిపాయే నా పల్లెల్లోన/ అయ్యో గ్రామ స్వరాజ్యం గంగలోన పాయే ఈ దేశంలోన' అంటాడు కవి గోరటి వెంకన్న. అనేక చేతివృత్తులు కాలగర్భంలో కలిసిపోతుంటే చేనేత రంగం కాలానికి ఎదురునిలిచి పోరాడుతోంది. అగ్గిపెట్టెలో ఇమిడే చీరను నేసి, ప్రపంచానికి చేనేత కళావైభవాన్ని చాటిచెప్పిన దేశంలో నేతన్నల జీవితం.. కష్టాలు, కన్నీళ్ల కలబోతగా మారింది.

రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత: దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ అతి పెద్ద ఉపాధి ప్రదాత చేనేత. భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారాన్ని అందించే ఈ రంగంలో 70 శాతం పైగా చేనేత కార్మికులు, అనుబంధ కార్మికులు మహిళలే. కాబట్టి, మహిళా సాధికారతలో చేనేత రంగం కీలక పాత్ర పోషిస్తున్నది. ప్రభుత్వాలు చేనేత రంగాన్ని కాలం చెల్లిన రంగంగా భావిస్తూ.. వాటి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తుండటంతో ఈ రంగం నానాటికీ క్షీణదశకు చేరుకుంటోంది. ఈ క్రమంలోనే చేనేత కార్మికుల ఆత్మహత్యలు చోటుచేసుకున్నాయి. అధికశాతం చేనేత కార్మికులు తమ నివాసాల్లోనో, చేనేత సహకార సంఘాల్లోనో పనిచేస్తున్నారు. చేనేత రంగ విశిష్టతను తెలియజేస్తూ%ౌ%ప్రతి యేడాది ఆగస్టు 7న 'జాతీయ చేనేత దినోత్సవం' జరుపుతున్నారు. 1905లో కలకత్తాలో ప్రారంభించిన స్వదేశీ ఉద్యమానికి గుర్తుగా ఈ రోజును ఎంచుకున్నారు. 'చేనేతకు మద్దతు ఇవ్వండి, మన సంప్రదాయాన్ని కాపాడండి' అనే థీమ్‌తో గతేడాది ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. చేనేత రంగం విశిష్టతను తెలియజేస్తూ కార్మికుల గౌరవాన్ని ప్రతిబింబించేలా జాతీయస్థాయిలో ఏటా చేనేత కార్మికులకు 'సంత్‌కబీర్' అవార్డులను అందిస్తున్నారు. ఒకవైపు సింథటిక్ బట్టలు ఆధునిక వస్త్ర పరిశ్రమను ఆక్రమించుకుంటున్నాయి. ఈ పోటీ ప్రపంచంలో మన చేనేత వారసత్వాన్ని, కళా నైపుణ్యాన్ని ప్రభుత్వాలు ఎంతవరకు పరిరక్షిస్తున్నాయన్నది ప్రశ్నగా మిగిలింది.

చేనేత రంగంలో బలపడాలి: వాస్తవానికి, చేనేత రంగంలో బలపడాలంటే%ౌ% అరకొర ప్రోత్సాహకాల వల్లనో, జాతీయస్థాయిలో ఇచ్చే అవార్డుల వల్లనో అయ్యేపని కాదు. సగటు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. ఈ రంగం నూలు కొనుగోలు నుంచి బట్ట అమ్మకం వరకు కొందరు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో బందీగా వుంది. ఈ గుత్తాధిపత్యమే నేతన్నల జీవితాలను బలి తీసుకుంటోంది. ఈ గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టాలి. చేనేత కార్మికుల పొట్ట నింపేలా ప్రభుత్వ విధానాలు ఉండాలి. చేనేతకు ప్రత్యేక రక్షణ కల్పించాలి. కానీ, 'పుండు ఒక చోట అయితే%ౌ% మందు మరోచోట రాస్తున్నారు' ఈ వైఖరి సరైంది కాదు. బనారసి పట్టుచీరల నుంచి పష్మీనా శాలువాల వరకూ గొప్ప వైవిధ్యం వుంది మన చేనేత ఉత్పత్తుల్లో. ఈ వైవిధ్యాన్ని కాపాడుకోవాలి. చేనేత రంగాన్ని పరిరక్షించుకోవాలి. ప్రభుత్వాల దృష్టి మారాలి. ప్రభుత్వ కార్పొరేషన్ల ద్వారా బట్టల తయారీకి అవసరమైన నూలు రాయితీతో అందించడంతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి. తద్వారా కార్మికుల సంక్షేమానికి బాటలు వేయాలి.

# నెక్స్ట్ కొడాలేనా..?


విజయవాడ, తెలంగాణ దిశ : మాజీ మంత్రి కొడాలి నాని అరెస్ట్ ఎంతో దూరం లేదని ప్రచారం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆరోగ్య పరమైన సమస్యలు తలెత్తడంతో ఆయన ఎక్కువగా హైదరాబాద్ లోనే ఉంటున్నారు. ఇటీవల కొడాలి నానికి గుండెకు సంబంధించిన ర్జరీ జరిగింది. ఇప్పటికీ ఆయన పూర్తిగా కోలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. బయటకు వచ్చినప్పుడు, పోలీస్ స్టేషన్ కు సంతకాలు పెట్టేందుకు వచ్చినప్పుడు కూడా ఆయన బెల్టుతో వస్తున్న ఫొటోలను కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పార్టీ అధికారం కోల్పోవడంతో పాటు గుడివాడ నియోజకవర్గంలో తొలి సారి ఓటమి పాలయి కొడాలి నాని నియోజకవర్గానికి కూడా దూరంగా ఉంటున్నారు.... గుడివాడలో గెలుపునకు తనకు తిరుగులేదనుకున్న కొడాలి నానికి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓటమి ఎదురయింది. పార్టీలు మారినా గుడివాడ ప్రజలు కొడాలి నానిని అదరించారు. కానీ మొన్నటి ఎన్నికల్లో మాత్రం ఆయనకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నిజానికి ఆ ఓటమిని కొడాలి నాని ఊహించలేదు. గుడివాడ ప్రజలు తనను వదులుకోరని కొడాలి నాని పూర్తి విశ్వాసంతో ఉన్నారు. కానీఅది అతి విశ్వాసంఅన్నది తేలిపోయింది. అయితే అధికా రంలో ఉన్న ఐదేళ్ల పాటు ఇటు అసెంబ్లీ సమావేశాల్లోనూ, అటు మీడియా సమావేశాల్లోనూ, టీవీ ఇంటర్వ్యూల్లో కొడాలి నాని చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ నేతలు మర్చిపోలేకపోతున్నారు. ఆయ ననుఅరెస్ట్ చేయాల్సిందేనంటూ టీడీపీ సోషల్ మీడియాలో ఎక్కువగా డిమాండ్ వినిపిస్తుంది.2004 కొడాలి నాని టీడీపీ నుంచి తొలిసారి గుడివాడ ఎమ్మెల్యేగా కొడాలి నానిఎన్నికయ్యారు.2009లోనూ ఎమ్మె ల్యేగా విజయం సాధించారు. 2014. 2019 ఎన్నికలకు వచ్చేసరికి వైసీపీలోకి వెళ్లారు.

# విష్ణుకుమార్ రాజు వ్యూహాత్మక మౌనం



విశాఖపట్టణం, తెలంగాణ దిశ : ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు.. విశాఖ నార్త్ ఎమ్మెల్యేగా పొత్తుల్లో భాగంగా రెండో సారి గెలుపొందారు. మనిషి ఎప్పుడు నెమ్మదిగా సైలెంట్ గా ఉన్నట్లు కనిపిస్తారు.. నోరు తెరిస్తే చాలు తనలో ఉన్న ఫైర్ ఒక్కసారిగా బయటికి వచ్చి ఎదుటి వ్యక్తికి మాటలతోనే చమటలు పట్టిస్తారు.. అలాంటి ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యే ప్రస్తుతం సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు.. సీరియస్ గా మాట్లాడటం కంటే సన్యాసం బెటర్ అంటూ వైరాగ్యంగా మాట్లాడుతున్నారంట.. అధికారం చేతిలో ఉన్నా ఏమీ చేయలేకపోతున్నామని తెగ ఇదై పోతున్నారంట.. ఇంతకీ వెటకారానికి పరాకాష్ట అయిన ఆయన మనసులో ఏముంది? ఎందుకు అధికారం కంటే సన్యాసమే బెటర్ అనే నిర్ణయానికి వచ్చారు? రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉన్న బీజేపీ ఎమ్మె?ల్యే విష్ణుకుమార్‌రాజు. విశాఖపట్నం రాజకీయం రూటే సపరేటు.. ఇక్కడ రాజకీయాలు ఎప్పుడూ విభిన్నంగానే ఉంటాయి.. అక్కడ రాజకీయాలు ఎలా ఉంటే నాయకులు ఇంకా ఎలా ఉంటారో అర్థం చేసుకోవచ్చు.. రాజకీయాలకే రాజకీయాన్ని నేర్పే విశాఖ నార్త్ ఎమ్మెల్యే బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఒంటరి అయిపోయినట్లు ఫీల్ అవుతున్నారంట ఇప్పుడు.. విశాఖ నార్త్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న ఆయన గత కొంతకాలంగా సైలెంట్ మోడ్ లోకి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది. వేదిక ఏదైనా కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తనలో ఉన్న ఫైర్ ని పక్కన పెట్టేసి సైలెంట్‌గా గడిపేస్తున్నారు. రాజకీయ నాయకుడిగా బ్రహ్మాండమైన ఎమ్మెల్యే పదవి చేతిలో ఉంది.. అధికారం ఉంది కాబట్టి నియోజకవర్గంతో పాటు ప్రభుత్వంలోనూ చక్రం తిప్పొచ్చు.. కానీ విష్ణుకుమార్ రాజు అసలు అధికారమే లేదు అన్నట్లు వైరాగ్యంతో మాట్లాడుతూ కాషాయ పార్టీలోనూ, కూటమి ప్రభుత్వంలో ఉండడం కంటే కాషాయం కట్టేసి సన్యాసిగా మారిపోవడం బెటర్ అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారంట. కూటమి ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు. ప్రస్తుత ఏపీ కూటమి ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామి.. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి కలిసి పోటీ చేసినట్లే 2024 ఎన్నికల్లో కూడా జనసేనతో కలిసి పోటీ చేయడంతో ప్రభుత్వంలో భాగస్వాములు అయ్యారు బిజెపి ఎమ్మెల్యేలు.. 2014 ఎన్నికల్లో కూటమితో జట్టు కట్టిన సమయంలో విశాఖ నార్త్ నియోజకవర్గం నుంచి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యేగా గెలిచారు.. తర్వాత కూటమి నుండి చంద్రబాబు బయటికి వచ్చేయడంతో పదవి ఉన్న ప్రయోజనం లేకుండా పోయింది విశాఖ నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకి .. 2019 ఎన్నికల్లో విష్ణుకుమార్ పొత్తులు లేకుండా బీజేపీ నుంచి పోటీ చేసినా విశాఖ నార్త్ నుంచి టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు చేతిలో పరాజయం పాలయ్యారు.. అధికారం ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి అనే ధోరణి. 2024 ఎన్నికల్లో మళ్లీ కూటమితో జతకట్టడంతో అధికార పార్టీ ఎమ్మెల్యేగా విష్ణుకుమార్ రాజు అధికారాన్ని నిలబెట్టుకున్నారు.. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన రోజు నుండి అధికారం ఉండి ఏమి లాభం పవర్ చూపించలేనప్పుడు.. అధికారం ఉంటే ఏంటి లేకపోతే ఏంటి అనే ధోరణి విష్ణు కుమార్ రాజులో స్పష్టంగా కనిపిస్తుందంట.. 2019 ఎన్నికల నాటి నుండి ఇప్పటి వరకు విశాఖ నార్త్ నియోజకవర్గం వైసీపీ నాయకుడిగా కొనసాగుతున్న కేకే రాజు మీద తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు ప్రస్తుత ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు.. నిన్న మొన్నటి వరకు కేకే రాజు విశాఖ నార్త్ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా మాత్రమే కొనసాగారు.. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఆ పార్టీలో ప్రమోషన్ పొంది ఇంకో మెట్టు ఎక్కారు.. 2019 ఎన్నికల తర్వాత దూకుడు పెంచిన కేకే రాజుని మళ్లీ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా చేయడంతో కట్టడి చేయాల్సింది పోయి, అధికార కూటమిలోని ఇతర నాయకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మండిపోతున్నట్లు కనిపిస్తుంది.. కేకే రాజును కట్టడి చేయలేని ఈ పదవి అధికారం ఎందుకు? దీనికంటే కాషాయం తీసుకుని రాజకీయ సన్యాసం తీసుకోవడమే బెటర్ అనే ధోరణిలో బహిరంగ వేదికలపైనే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.. వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు విశాఖ నార్త్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న గంటా శ్రీనివాసరావు తర్వాత భీమిలికి షిఫ్ట్ అయి విశాఖ నార్త్‌ను గాలికొదిలేశారు.. ఎమ్మెల్యేగా గెలవకపోలేయినా విశాఖ నార్త్ నియోజకవర్గం అనధికార ఎమ్మెల్యేగా కేకే రాజు నియోజకవర్గంలో తిరుగుతూ ప్రభుత్వ పథకాలను ప్రజా సమస్యలను చూస్తూ నియోజకవర్గంలో తన బలమైన ముద్ర వేసుకునే ప్రయత్నం చేస్తున్నారు.. అప్పట్లో విశాఖ ఎయిర్‌పోర్టులో చంద్రబాబుని అడ్డుకున్న రాజు. కేకే రాజు ప్రస్తుతం అనధికారిక ఎమ్మెల్యేగా కొనసాగుతున్న రాజు వైసిపి అధికారంలో ఉన్న సమయంలోనే విశాఖ పర్యటనకు వచ్చిన టిడిపి అధినేత చంద్రబాబును విశాఖ ఎయిర్పోర్టులో అడ్డుకున్నారు? ఆ ఆందోళనకు నాయకత్వం వహించింది విశాఖ నార్త్ వైసీపీ నాయకుడు కేకే రాజు.. అంతేకాదు 2022లో విశాఖ వచ్చిన పవన్ కళ్యాణ్ ని సైతం వైసీపీ నాయకులు అడ్డుకున్నారు.. ఆ ఆందోళనకు ముందుండి నాయకత్వం వహించింది మళ్లీ కేకే రాజునే.. ఒక మాజీ ముఖ్యమంత్రిని మరో పార్టీ అధ్యక్షుడిని రెండుసార్లు విశాఖలో అడ్డుకుని అధికారాన్ని కోల్పోయిన తర్వాత ఒక పార్టీకి జిల్లా అధ్యక్షుడిగా ప్రమోషన్ తో దూసుకుపోతూ ముందుకు వెళ్తున్న కేకే రాజు మీద ఎందుకు కేసులు పెట్టి అరెస్టు చేయడం లేదని బహిరంగంగానే ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు.. రెండు పార్టీల అధినేతలను అడ్డుకున్న కేసులు ఉన్నా కూడా ఎందుకు ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ ఫీల్ అయిపోతున్నట్లు తెలుస్తుంది. కేకే రాజుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న విష్ణుకుమార్. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ వేదికలపైన, పార్టీ వేదికల పైన విష్ణుకుమార్ రాజు ఓపెన్ అయిపోతూ కేకే రాజు మీద తీవ్రమైన విమర్శలు గుప్పిస్తున్నారు.. ప్రస్తుతం కూటమికి చెందిన ఇద్దరు అతిరథులకు గతంలో విశాఖ వచ్చినప్పుడు ఇబ్బంది పెట్టడానికి నాయకత్వం వహించిన కేకే రాజును అలా ఎందుకు వదిలేసారంటూ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తెగ మధన పడిపోతున్నట్లు తెలుస్తుంది.. ముఖ్యంగా వైసిపి అధికారంలో ఉన్న సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌తో పాటు ఇబ్బంది పడిన వారిలో ప్రస్తుత హోంమంత్రి అనిత కూడా ఉన్నారు? ప్రస్తుతం అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హోం మంత్రి ముగ్గురు కూడా అంతా ఆ దేవుడే చూసుకుంటాడు అనుకుంటూ ఉంటే.. ఇంకా రాజకీయాల్లో అధికారం ఎందుకు అంటూ సన్నిహితులు దగ్గర విష్ణుకుమార్ రాజు వాపోతున్నారంట. విశాఖ నార్త్‌లో తనకు ఇబ్బందులు తప్పవని రాజు ఆందోళన. విశాఖ నార్త్ నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్నప్పుడే అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని, ఇప్పటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను అడ్డుకున్న కేకే రాజు 2024 ఎన్నికల తర్వాత విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా నియమించడంతో కేకే రాజు పరపతి, దూకుడు పెరిగితే భవిష్యత్తులో విశాఖ నార్త్ నియోజకవర్గ నుండి ఆయనకు ఎదురు లేకుండా పోతుందని, అప్పుడు తనకు ఇబ్బందులు తప్పవని విష్ణుకుమార్ భావిస్తున్నారంట.. అంతుకే కూటమి భాగస్వామ్యపార్టీలు కేకే రాజును టార్గెట్ చేసి ఇబ్బంది పెట్టాలని డిమాండ్ చేస్తున్నారంట.. ముఖ్యంగా విశాఖ నార్త్ నియోజకవర్గం నుండి తనకు ఎదురు లేకుండా చూసుకోవాలంటే రాజకీయంగా బలంగా ఉన్న వైసిపి నాయకుడు కేకే రాజుని కట్టడి చేస్తే తప్ప భవిష్యత్తు ఉండదని ఆయన భావిస్తున్నారంట.. కేకే రాజు అరెస్ట్‌ని టార్గెట్‌గా పెట్టుకున్న విష్ణుకుమార్ రాజు. ఇప్పటికే లిక్కర్ కేసు తో పాటు ఇతర కేసుల్లో వైసిపి నాయకులను అరెస్టులు చేసి జైలుకు పంపిస్తున్న కూటమి ప్రభుత్వం ఎందుకు కేకే రాజు విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తుంది అని సన్నిహితుల దగ్గరవిష్ణుకుమార్ రాజు అంటున్నట్లు సమాచారం.. కేకే రాజు మీద ఉన్న అసంతృప్తిని బాహాటంగానే బయటపెడుతున్న విష్ణుకుమార్ రాజు ఆయన్ని అరెస్టు చేసేంతవరకు ఊరుకునేలాగా లేరు అని లోకల్ నాయకులు మాట్లాడుకుంటున్నారు.. కేకే రాజు విషయంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం తో కాని..అధికారం ఉండి ఏం ప్రయోజనం అధికారం కంటే కాషాయం కట్టి సన్యాసుల్లో కలిసిపోవడం బెటర్ అన్నట్లు విశాఖ నార్త్ బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు భావిస్తున్నారంట..

# విశాఖలో గ్లాస్ బ్రిడ్జి



**విశాఖపట్టణం, తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకానికి ప్రత్యేక స్థానం ఉంది. అటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురం వరకు రోజుల తరబడి చూసి ఎంజాయ్ చేసే పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. వాటిని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకు టోంది. అలాంటి అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో వైజాగ్‌లో గ్లాస్ వంతెన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ ఆగస్టు 15 నాటికి పర్యాటకు లకు కొత్త అనుభూతిని మిగల్చేందుకు సిద్ధమవుతోంది టూరిజం డిపార్టమెంట్. వైజాగ్ అంటే అందమైన బీచ్ మొదట గుర్తుకు వస్తుంది. తర్వాత కైలాసగిరి ఇలా ప్రతి ప్రదేశం మనల్ని మైమరిచిపోయేలా చేస్తాయి. ఇప్పుడు మరో స్పెషల్ అట్రాక్షన్ ఇందులో చేరింది. కైలాస గిరిలో ఏర్పాటు అవుతున్న గాజు వంతెన విశాఖకు మరింత హంగును తీసుకురానుంది. విశాఖపట్నం వెళ్లిన వాళ్లు బీచ్, కైలాసగిరికి వెళ్లిరాకుండా వారి టూర్ కంప్లీట్ కాదు. అందుకే ఆ ఆసక్తిని మరో ఎత్తుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా గ్లాస్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. కైలాసగిరి హిల్‌టాప్ అంటే టైటానిక్ వ్యూపాయింట్ సమీపంలో ఈ గాజు వంతెన నిర్మిస్తున్నారు. దీని పొడవు సుమారు 50 మీటర్లు ఉంటుంది. అంటే 167 అడుగులు అన్నమాట. పూర్తిగా పారదర్శక గాజుతో కూడిన కాంటిలివర్ టెక్నాలజీ ఆధారంగా నిర్మిస్తున్నారు. ఇది పూర్తి అయ్యి అందుబాటులోకి వస్తే దేశంలోనే అతి పెద్ద గాజు వంతెనగా రికార్డు సృష్టించబోతోంది.

దీని కోసం ఆరు కోట్లు ఖర్చు చేస్తున్నారు. దీనికి మరిన్ని ఛ్వెంచ్‌లను జోడించేందుకు మరో రెండు కోట్లు అదనంగా ఖర్చు పెడుతున్నారు. ది పూర్తి అయితే దీనిపై నడిచి విశాఖఅందా లనుచూడొచ్చు. పూర్తిగాట్రాన్స్‌పరెంట్ ఉండేలా ఏర్పాటు చేస్తున్నారు. భద్రతపరంగా కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనిపై ఒకసారి 40 మంది వరకు నడవచ్చు. ఈ బ్రిడ్జిపై నడుస్తూ సముద్రతీరం, బీచ్‌లైనింగ్, హర్షవర్ధన గిరి, సిటీని చూడవచ్చు.

అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ గాజు వంతెన ఏర్పాటు చేస్తున్నారు. బిల్డింగ్ కోడ్, టెన్షన్ టెస్ట్, హైటెక్ బోల్టింగ్ వంటివి అమలు చేస్తున్నారు. సాహసోపేతమైన గేమ్స్ ఇష్టపడే వాళ్లకు జిప్‌లైన్, స్కైసైక్లింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు.

జిప్ లైన్ 150 మీటర్ల పొడవు ఉంటుంది. దీనికి అనుబంధంగానే స్కైసైక్లింగ్ రెడీ అవుతుంది. గత ఏడాది నవంబర్‌లో పనులు మొదలు అయ్యాయి. ఈ వేసవికి అందుబాటులోకి తీసుకురావాలని చూశారు. కానీ అనుకున్నంత వేగంగా పనులు సాగలేదు. ఇప్పుడు ఆగస్టు 15 నాటికి పనులు పూర్తి చేసి నగర ప్రజలకు పర్యాటకులకు అందివ్వాలని చూస్తున్నారు.

# ఐదు రాష్ట్రాలు బాగుపడేది ఎప్పుడు?

న్యూఢిల్లీ: బీమార్.. లేదా బీమారీ.. ఈ పదం ఎక్కువగా తెలంగాణ లో వాడతారు. ఉర్దూ పదమైన బీమార్ అంటే.. రోగం అని అర్థం. కరలా, ఇతర వ్యాధులు ప్రబలిన సమయంలో దీనిని ఎక్కువగా వాడారు. అయితే ఇప్పుడు ఉత్తరాదికి చెందిన మూడు ఉమ్మడి రాష్ట్రాలను బీమార్ రాష్ట్రాలుగా పిలుస్తున్నారు. బిహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు రాజకీయంగా దేశాన్ని శాసించే స్థాయిలో ఉన్నప్పటికీ, ఆర్థిక, సామాజిక పురోగతి లో వెనుకబడి ఉన్నాయి. అందుకే ఈ రాష్ట్రాలను ఆర్థికవేత్తలు (బీమార్ = అనారోగ్యం) రాష్ట్రాలుగా పేర్కొంటారు, ఇది వీటి అభివృద్ధి స్థాయిని సూచిస్తుంది. బీమార్ రాష్ట్రాలు జనాభా పరంగా దేశంలోనే అత్యధిక భాగాన్ని కలిగి ఉన్నాయి, కానీ ఆర్థిక సూచికల్లో వెనుకబడి ఉన్నాయి. ఈరాష్ట్రాలలో పేదరికం, నిరుద్యోగం, పోష కాహార లోపం వంటి సమస్యలు ఇప్పటికీ ప్రబలంగా ఉన్నాయి. ఈ రాష్ట్రాలలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అభివృద్ధి అంతరం ఎక్కువగా ఉంది. పట్టణ కేంద్రాలలో కొంత మెరుగైన సౌకర్యాలు ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలు ఇప్పటికీ విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయాల కొరతను ఎదుర్కొంటున్నాయి. ఈ రాష్ట్రాలలో పారిశ్రామికీకరణ స్థాయి తక్కువగా ఉంది. ఈ కారణంగా స్థానికంగా ఉద్యోగ అవకాశాలు పరిమితం, యువత నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటోంది. ఈ రాష్ట్రాలలో మానవాభి వృద్ధి సూచిక దేశ సగటు కంటే తక్కువగా ఉంది. బీమార్ రాష్ట్రాలు ఎందుకు ఇప్పటికీ అభివృద్ధిలో వెనుకబడి ఉన్నాయి? దీనికి చారిత్రక, రాజకీయ, మరియు సామాజిక కారణాలు ఉన్నాయి. స్వాతంత్ర్యానంతరం ఈ రాష్ట్రాలలో పెట్టుబడులు, మౌలిక సదుపా యాల అభివృద్ధి పరిమితంగా ఉండటం వల్ల పారిశ్రామికీ కరణ వెనుకబడింది. బ్రిటిష్ పాలనలో కూడా ఈ ప్రాంతాలు పెద్దగా అభివృద్ధి చెందలేదు. ఈ రాష్ట్రాలలో గత కొన్ని దశాబ్దాలలో రాజ కీయఅస్థిరత, అవినీతి, స్వలాభాపేక్షలు అభివృద్ధి పథకాల అమలు ను దెబ్బతీశాయి. అధిక జనాభా వృద్ధి రేటు వల్ల విద్య, ఆరోగ్యం, ఉద్యోగ అవకాశాలు అందించడంలో ప్రభుత్వాలు తడబ డుతున్నా యి. ఈ రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి ఉంది, కానీ ఆధునిక వ్యవసాయ పద్ధతులు, సాగునీటి సౌకర్యాల కొరత వల్ల ఉత్పాదకత తక్కువగా ఉంది. ఈ బీమార్ రాష్ట్రాల నుంచిదక్షిణ భారత రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణల కువలసలు గణనీయంగా పెరిగాయి. ఈ వలసలకు ఆర్థిక పరిస్థి తిఒకకీలక కారణం. దక్షిణ రాష్ట్రాలలో ఐటీ, తయారీ, సేవా రంగాలలో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉన్నాయి. బెంగళూరు,చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలు యువతను ఆకర్షి స్తున్నాయి. దక్షిణ రాష్ట్రాలలో విద్య, ఆరోగ్యం, మౌలిక సదుపాయా లు బీమార్ రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉన్నాయి. ఇది కుటుంబాలను వలసకు ప్రోత్సహిస్తోంది. దక్షిణ రాష్ట్రాలలో సామాజిక, రాజకీయ స్థిరత్వం, మహిళల భద్రత, మత సామరస్యం వంటి అంశాలు వలసలకు ఆకర్షణీయంగా ఉన్నాయి.

# తిరుమల భద్రతకు టిటిడి పెద్దపీట

తిరుమల: టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి స్పందించారు. తిరుమలలో ఏదో జరిగిపోతుందని భూమన కరుణాకర్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తిరుమలలో భానుప్రకాష్ రెడ్డి మీడి యాతో మాట్లాడారు. తిరుమలలో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాల హెచ్చరికలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. మూడంచెల భద్రతలో భాగంగా శ్రీవారి ఆలయం, భక్తులకు టీటీడీ భద్రత కల్పిస్తోందని భానుప్రకాష్ రెడ్డి ఉద్ఘాటించారు. భక్తుల భద్రత కోసమే మఠాలకు నోటీసులు ఇచ్చామని భానుప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. స్వామి వారికి నిత్య కైంకర్యాలు చేస్తున్న మఠాలు, పీఠాధిపతులంటే టీటీడీకి చాలా గౌరవం ఉందని ఉద్ఘాటించారు.


మఠాల్లోనూ భక్తుల ఆధార్ వివరాలు తీసుకొని వసతులు కల్పించాలని నోటీసులు ఇచ్చామని గుర్తుచేశారు. తిరుమలలో భద్రతను పటిష్టం చేయడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయాలని సూచిం చామని పేర్కొన్నారు. వివరాలు తీసుకోవాలంటే.. హిందూధర్మం, మఠాలపై దాడి అని భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడతారా.. అని ప్రశ్నించారు. తిరుమలను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చింది వైసీపీయేనని భానుప్రకాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే ఏఐ టెక్నాలజీని వినియోగించి భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించడం సాధ్యం కాదంటూ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం చేసిన వ్యాఖ్యలను టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు.

టె-క్నాలజీపై అవగాహన లేకుండా ఎల్వీ సుబ్రహ్మణ్యం వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. భక్తులకు సులభతరంగా దర్శనం కల్పించే అంశంపై అధ్యయనం చేసేందుకు గూగుల్, టీసీఎస్ సంస్థలు ముందుకు వచ్చాయని చెప్పుకొచ్చారు. ఈ సంస్థలు టీటీడీకి ఉచితంగా సేవలు అంది స్తున్నా యని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. దాతల సహాయంతో చేస్తున్న పనిని కూడా వృథా అనడాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం విజ్ఞతికే వదిలేస్తున్నానని హితవు పలికారు.

# కమలం పట్టుకోనున్న వెల్లంపల్లి!

విజయవాడ,, తెలంగాణ దిశ : ఏపీలోరాజకీయాలు ఆసక్తిగా మారుతున్నాయి. రోజుకో మలుపు తిరుగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీనం చేసేందుకు కూటమి ప్రయత్నిస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో 2029 ఎన్నికల్లో అధికారంలోకి వస్తామని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. ఒకవైపు మద్యం కుంభకోణానికి సంబంధించి అరెస్టులు జరుగుతున్నాయి. ఇంకోవైపు జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరిట బల ప్రదర్శనకు దిగుతున్నారు. అయితే అరెస్టు భయంతోనే జగన్మోహన్ రెడ్డి అలా చేస్తున్నారని కూటమి చెపుతోంది. అయితే ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో అయితే ఉంది. పార్టీలో ఉన్న చాలామంది సీనియర్లు సైలెంట్ అయ్యారు. అవకాశం ఉన్నవారు కూటమి పార్టీల్లో చేరారు. ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది నేతలు పార్టీకి గుడ్ బై చెప్పారు. కూటమి పార్టీల్లో చేరారు. ఇప్పుడు మరో నేత పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. భవిష్యత్తును అంచనా వేసుకుని సదరు నేత బిజెపిలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చాలామంది బిజెపి నేతలు ఈసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అయితే కేంద్రమంత్రిగా వ్యవహరించిన సుజనా చౌదరి లాంటి నేతలు.. ఈసారి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. కేవలం రాష్ట్ర క్యాబినెట్లో చోటు దక్కుతుందని భావించి ఎమ్మెల్యే పదవివైపు వచ్చారు. అయితే సమీకరణల దృష్ట్యా ఆయనకు అవకాశం దక్కలేదు. ఇటువంటి తరుణంలో కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లిపోతే మేలన్న నిర్ణయానికి వచ్చారు. రాజ్యసభకు నామినేటెడ్ అయి కేంద్ర మంత్రివర్గంలో చేరేందుకు ఆయన ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు. అదే జరిగితే విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో బిజెపికి సరైన నాయకత్వం అవసరం. ప్రస్తుతం బిజెపి గెలిచిన 8 అసెంబ్లీ స్థానాలను ఆ పార్టీ నిలబెట్టుకోవాలని చూస్తోంది. నియోజకవర్గాల సంఖ్య పెరిగితే పొత్తులో భాగంగా మరికొన్ని సీట్లు అడిగే అవకాశం ఉంది. అయితే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కొత్త నాయకత్వాన్ని తయారు చేసుకునే పనిలో పడింది బిజెపి. అయితే గత కొంతకాలంగా విజయవాడనగరానికి చెందిన మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ పార్టీ మారుతారని ప్రచారం నడుస్తోంది. ఆయన గతంలో బిజెపిలో పని చేశారు. ప్రస్తుత అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కు అత్యంత సన్నిహితుడు కూడా. 2009లో ప్రజారాజ్యం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వెల్లంపల్లి. ఆ ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. అయితే 2014 ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికలకు ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు. జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో.. దేవాదాయ శాఖ మంత్రిగా వ్యవహరించారు. అయితే 2024 ఎన్నికల్లో శ్రీనివాసరావును తన సొంత నియోజకవర్గాన్ని కాదని.. పక్క నియోజకవర్గానికి పంపించారు. అయినా వెల్లంపల్లి ఓడిపోవాల్సి వచ్చింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. అయితే వచ్చే ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి సుజనా చౌదరి తప్పుకుంటారు అన్న ప్రచారం ఉంది. అదే సమయంలో పివిఎన్ మాధవ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. దీంతో భవిష్యత్తు రాజకీయాల దృష్ట్యా.. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సమీకరణల రీత్యా.. వెల్లంపల్లి శ్రీనివాస్ బిజెపిలోకి వస్తారని ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# డెంగీ బాధితుల్లో.. గుండె వైఫల్య ముప్పు ఎక్కువే



### సీఎల్ఎస్ కారణంగా అధిక ప్రమాదం

### 350 మంది రోగులపై ప్రభుత్వ వైద్యుల అధ్యయనం

హైదరాబాద్: డెంగీ రోగుల్లో క్యాపిలరీ లీకేజ్ సింద్రోమ్(సీఎల్ఎస్) అంటే రక్తంలోని ప్లాస్మా లీకేజీ కారణంగా గుండె వైఫల్య ముప్పు ఎక్కువ అని తేలింది. మొత్తం 350 మంది రోగులపై అధ్యయనం చేయగా... సీఎల్ఎస్ కారణంగా 44 మంది(12.5 శాతం)లో గుండె వైఫల్యం ఉన్నట్లు గుర్తించారు. ఈ అధ్యయనం 2023 ఫిబ్రవరి నుంచి 2025 వరకు ఏపీలోని శ్రీకాకుళం గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో నిర్వహించారు. హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి చెందిన డాక్టర్ చరణ్ తేజ, డాక్టర్ సౌమ్యరెడ్డి ఎనుగోలు, శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల నుంచి పైడి శ్రీవత్సం, వైజాగ్ ఆంధ్ర మెడికల్ కాలేజీ నుంచి పైడి పూర్ణచంద్, కర్ణాటక గడగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుంచి డాక్టర్ అరవింద్ సాయిరెడ్డి ఈ అధ్యయనంలో పాల్గొన్నారు. డెంగీ తగ్గుతున్న సమయంలోనే అప్రమత్తత అవసరం..డెంగీ రోగులకు హెమటోక్రిట్, సీరమ్ ఆల్బ్యూమిన్, ఎన్-ప్రొబీఎన్‌పీ, ట్రొపొనిన్, ఈసీజీ, ఈకోకార్డియోగ్రఫీ, ఛాతీ ఎక్స్‌రే వంటి పరీక్షలు నిర్వహించడం వల్ల గుండె వైఫల్య ప్రమాదం ఎక్కువ ఉన్నట్లు గుర్తించారు. డెంగీ సోకి జ్వరం తగ్గుతున్న సమయంలోనే ఎక్కువ అప్రమత్తత అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఈ సమయంలో ప్లేట్‌లెట్లు పడిపోవడం, ప్లాస్మా లీకేజీ అయి బీపీ పడిపోయి..ఎక్కువ మందిలో మెదడు, కాలేయం, గుండె వైఫల్య ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. ప్లాస్మా లీకేజీ కారణంగా రక్తం చిక్కబడి అవయవా లకు సరఫరా తగ్గిపోతుంది. ఫలితంగా వాటి పనితీరుపై తీవ్ర ప్రభా వం పడుతుంది. ఇందులో భాగంగానే గుండెపై ఎక్కువ ముప్పు కన్పిస్తుందని తాజా అధ్యయనం ద్వారా స్పష్టమైంది. ఈ అధ్యయనంలో గుండె పంపింగ్ సామర్థ్యం 28 శాతం తగ్గినట్లు గుర్తించడమే కాకుండా...మయోకార్డిటిస్‌తో పాటు గుండె లయలో తేడాలు గుర్తించారు. ఇవి తీవ్రమైన గుండె వైఫల్యానికి సూచన అని వైద్యులు వివరించారు. ఈ నేపథ్యంలో సీఎల్ఎస్ ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే అప్రమత్తం కావాలన్నారు. డెంగీలో తీవ్రమైన కడుపు నొప్పి, కాళ్ల వాపు, కళ్ల కింద నీళ్లు చేరడం, వాంతులు లాంటి లక్షణాలు కన్పిస్తే ప్లాస్మా లీకేజీగా గుర్తించాలి. గుండె వైఫల్యాన్ని సూచించే పలు బయో మార్కర్ పరీక్షల ద్వారా పరిస్థితిని అంచనా వేసి ముందే చికిత్స అందించవచ్చని అధ్యయనం ద్వారా వివరించారు.

# కష్టాల్లో పౌల్ట్రీ పరిశ్రమ.. సమస్యల్లో పెంపకందారులు

రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ రంగంగా ఉంటూ ఉపాధి, ఆదాయాలపరంగా పెద్దదైన కోళ్ల పెంపకం పరిశ్రమ.. పెను సమస్యలను ఎదురొంటోందని భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్), పౌల్ట్రీ పరిశోధన డైరెక్టరేట్ (డీపీఆర్) అధ్యయనంలో వెల్లడైంది. వ్యాధి నిర్ధారణ కేంద్రాలకు, వైద్య సిబ్బంది కొరత ఉందని, టీకాలు తగినన్ని అందుబాటులో లేవని గుర్తించింది. గుడ్లు, చికెన్ ధరలలో అస్థిరత్వం ఈ రంగం ఎదుగుదలకు ప్రతిబంధకంగా మారినట్టు డీపీఆర్ తాజా నివేదికను విడుదల చేసింది. దేశీయంగా కోళ్లు, గుడ్ల ఉత్పత్తి, మాంసం లభ్యతలో తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో ఉందని డీపీఆర్ వెల్లడించింది. ఈ క్రమంలోనే ఇక్కడ 5 లక్షల మంది ఉపాధి పొందుతున్నారని పేర్కొంది. దేశంలోని కోళ్లలో రాష్ట్రంలోనే 9.39 శాతం ఉన్నాయి. రోజుకు 1,397.2 టన్నుల చికెన్ ఉత్పత్తి అవుతుండగా.. సగటున 5.04 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతున్నట్టు తేలింది. అయితే వాణిజ్య కోళ్ల పెంపకం ఆధునిక సాంకేతికత, శాస్త్రీయ విధానాలతో కొనసాగుతుండగా.. నాటుకోళ్ల పెంపకం అసంఘటితంగా ఉన్నట్టు వెల్లడించింది. నిర్వహణలోనూ సంరక్షణ, మార్కెటింగ్ సమస్యలు ఎదురవుతున్నట్టు అధ్యయనం గుర్తించింది. రాష్ట్రంలో దాణా, పోషక విలువల పరిశీలన, పోషకాహార లోపాన్ని గుర్తించడానికి అవసరమైన ప్రయోగశాలలు సైతం అందుబాటులో లేవన్నది. నాటుకోళ్ల ఉత్పత్తి లాభదాయకమైనప్పటికీ వాటి సంరక్షణ సమస్యగా మారింది.

వీటిని పెంచే ప్రాంతాలలో కుకలు, పిల్లులు, ఇతరత్రా జంతువుల వల్ల రైతులు పెంపకానికి వెనకాడుతున్నారు. పైగా వీటి గుడ్ల నిల్వకు శీతల గిడ్డంగుల సౌకర్యం లేక పెంపకందారులు ఎప్పటికప్పుడు వాటిని విక్రయిస్తున్నారు. అలాగే మొకజొన్న, సోయా వంటి దాణా ధరలు పెరగడంతో పెంపకం భారంగా మారింది. మార్కెట్ సైతం లాభసాటిగా లేదని వాపోతున్నారు. ఈ సవాళ్లను అధిగమించి, స్థిరమైన వృద్ధిని సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం పౌల్ట్రీ ఇండస్ట్రీకి తగినంత ప్రోత్సాహకాలు ఇవ్వాలని డీపీఆర్ శాస్త్రవేత్తలు రాజ్‌కుమార్, విజయ్‌కుమార్‌లు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# మీకు ఈ నట్స్ గురించి తెలుసా..?

## రోజూ గుప్పెడు తినండి చాలు, ఎన్నో లాభాలను పొందవచ్చు..!



బాదంపప్పు, పిస్తా, జీడిపప్పు.. ఇలా చాలా రకాల నట్స్ గురించి మనకు తెలుసు. కానీ మీరు ఎప్పుడైనా టైగర్ నట్స్ గురించి విన్నారా..? వీటిని మీరు సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. కానీ వీటి పేరు టైగర్ నట్స్ అని మీకు తెలిసి ఉండదు. ఇతర నట్స్ లాగే ఈ నట్స్ కూడా మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని కూడామనం ఆహారంలో భాగం చేసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను చుఫా లేదా ఎర్త్ ఆల్మండ్స్ అని పిలుస్తారు. అయితే ఇవి నట్స్ జాబితాకు చెందుతాయి. కానీ భూగర్భంలో పండుతాయి. ఈ నట్స్ మీద ముడతలు పడినట్లు తొక్క ఉంటుంది. ఇవి కాస్త తియ్యగా, క్రీమ్ రుచిని కలిగి ఉంటాయి. సాధారణ నట్స్ అంటే అలర్జీ ఉన్నవారు టైగర్ నట్స్‌ను తీసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను రోజూ గుప్పెడు మోతాదులో తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ నట్స్‌ను తింటుంటే పలు వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు.


జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..:టైగర్ నట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థనుఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతోమలబద్దకం తగ్గుతుంది. ఈ నట్స్‌లో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది. ఇది కూడా ఫైబర్ లాగే పనిచేస్తుంది. ఈ నట్స్‌ను తింటే ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. టైగర్ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి మెరుగు పడుతుంది. ముఖ్యంగా అమైలేజ్, లైపేజ్, కాటలేజ్ అనే ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి తగ్గుతాయి.

గుండె సంరక్షణకు..: టైగర్ నట్స్‌ను తింటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. టైగర్ నట్స్‌లో అర్జినైన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది.

ఇది రక్త నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. ఈ నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను, రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె సురక్షితంగా ఉంటుంది.


డయాబెటిస్ ఉంటే..: టైగర్ నట్స్‌లో అధికంగా ఉండే ఫైబర్ కారణంగా తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ నట్స్‌లో ఉండే ఆర్జినైన్ అనే సమ్మేళనం ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ నట్స్‌ను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. టైగర్ నట్స్‌లో విటమిన్ సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు సైతం ఎక్కువగానే ఉంటాయి, ఇవి ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఈ నట్స్‌లో అధికంగా ఉండే జింక్, ఐరన్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. టైగర్ నట్స్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను తింటే బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. ఇలా టైగర్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# ఆశాదీపం



రామాపురం అనే చిన్న పల్లెటూరిలో, కష్టపడి పనిచేసే రాముడు అనే రైతు ఉన్నాడు. అతని ఊరికి నీటి సమస్య ఉంది. అక్కడి పంట నేలంతా వర్షాలు సరిగా కురవక, ఎండిపోయి బీటలు వారేది. పొలాలు పచ్చబడక, రైతులు కన్నీరు పెట్టేవారు. రాముడికి శుభోద్ అనే పదేళ్ల కొడుకు ఉన్నాడు. శుభోద్ చిన్నవాడే అయినా, ఊరి కష్టాన్ని అర్థం చేసుకునేంత సున్నితమైన మనసున్నవాడు. వర్షం పడినప్పుడల్లా, ఇంటి పైకప్పుల నుంచి కారిపోయే నీటిని చూసి, 'అయ్యో, ఇంత నీరు వృథాగా పోతోందే!' అని బాధపడేవాడు. ఒక రోజు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. తన పెంకుటింటి పైనుండి నీరు పెద్ద ధారల్లా కిందకు దూకుతోంది. శుభోద్ ఆ ధారను చూస్తూ ఉండగా, మెరుపులాంటి ఆలోచన ఒకటి అతని మదిలో మెరిసింది. వెంటనే తండ్రి దగ్గరికి వెళ్లి 'నాన్నా! మన ఇంటి పైకప్పు మీద పడే వర్షపు నీటిని ఒక గుంట తవ్వి అందులో నిల్వ పెట్టుకుంటే బాగుంటుంది కదా?' అని చెప్పాడు. మరుసటి రోజే, తండ్రీకొడుకులు ఇద్దరూ కలిసి పని మొదలుపెట్టారు. ఇంటి పక్కన పెద్ద గుంట తవ్వారు. నీటిని గుంటలోకి మళ్ళించడానికి కొన్ని పాత పైపులను, పెంకులను ఉపయోగించి ఒక చిన్న కాలువను నిర్మించారు. ఆ రోజు రాత్రే మళ్ళీ భారీ వర్షం కురిసింది. తెల్లారి ఉదయం లేచి చూస్తే, వారి శ్రమకు తగ్గ ఫలితం కనిపించింది. గుంట వర్షపు నీటితో నిండి, ఉంది. ఈ విషయం క్రమంగా ఊరంతా పాకింది. శుభోద్ ఆలోచనను విని గ్రామస్తులు ఆశ్చర్య పోయారు. ప్రతి ఇంట్లోనూ గుంటలు తవ్వి, వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం మొదలుపెట్టారు. కొద్ది కాలంలోనే రామాపురం నీటి సమస్య నుంచి పూర్తిగా బయటపడింది. ఎండిన పొలాలు పచ్చ బడ్డాయి, రైతుల ముఖాల్లో చిరునవ్వులు వికసిం చాయి. శుభోద్ చిన్న ఆలోచన రామపురం ప్రజల జీవితాలలో కొత్త వెలుగు నింపింది.

# థైరాయిడ్‌ను నిర్లక్ష్యం చేయొద్దు



నేటి రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్లో థైరాయిడ్ ప్రధానమైంది. ఇది చాలా సున్నితమైన సమస్య. దీనిని నిర్లక్ష్యం చేస్తే అనేక కాంప్లికేషన్స్ ఎదురవుతాయి. అందుకే ముఖ్యంగా మహిళలు ఆరోగ్యం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. థైరాయిడ్ ఉన్నట్లుగా తెలిసిన తర్వాత డాక్టరు సూచనలు పాటించటం ముఖ్యం. మందుల వాడకం, తినే ఆహారం విషయంలోనూ కొన్ని జాగ్రత్తలు పాటించటం అత్యుత్తమం. అందుకే ఒత్తిడులకు దూరంగా ఉంటూ ప్రతిరోజూ కొంత సమయమైనా వ్యాయామానికి కేటాయించాలి. తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. థైరాయిడ్‌ను క్రమంగా తగ్గించుకోవచ్చు.

శరీర జీవక్రియలన్నీ సక్రమంగా జరగాలంటే థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పని చేయాలి. థైరాయిడ్ గ్రంథి నుంచి విడుదలైన హార్మోన్లు రక్తప్రవాహంలో కలిసి చాలా కీలకమైన జీవక్రియలను నిర్వహిస్తుంటాయి. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ%ఠా% ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్ ప్రభావం ఉంటుంది. శరీరం శక్తిని వినియోగించుకునేందుకు, వెచ్చగా ఉండేందుకు, మెదడు, గుండె, కండరాలు, ఇతర అవయవాలు సక్రమంగా పని చేసేందుకు అవసరమైన హార్మోన్లను ఈ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. నిశ్చల జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, అయోడిన్ లోపం, ఆటో ఇమ్యూనిటీ కారణంగా థైరాయిడ్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. థైరాయిడ్ సమస్య ఉంటే.. జీవక్రియలు సజావుగా జరగడానికి సరిపడ థైరాక్సిన్ హార్మోన్‌ను థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేయలేదు. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి. థైరాయిడ్ కారణంగా బరువు పెరగడం లేదా తగ్గడం, జుట్టు రాలడం, అలసట, నెలసరి సక్రమంగా రాకపోవడం, గర్భం దాల్చకపోవడం.. వంటి ఎన్నో సమస్యలు ఎదురవుతుంటాయి.

శరీర విధులపై ప్రభావం: థైరాయిడ్ గ్రంథి మెడ మధ్య స్వరపేటిక క్రింద భాగాన, కాలర్ ఎముక పైన సీతాకోక చిలుకను పోలిన ఆకారంలో ఉంటుంది. శరీరం పనితీరుకు అవసరమైన హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ గ్రంథి ద్వారా స్రవించే హార్మోన్ల కారణంగానే మానవ శరీరంలో జీవక్రియలు, అభివృద్ధి సక్రమంగా జరుగుతాయి. థైరాయిడ్ గ్రంథిలో ఏదైనా సమస్య ఏర్పడితే అది మొత్తం శరీర విధులను ప్రభావితం చేస్తుంది. థైరాయిడ్ వ్యాధి ఒక దీర్ఘ కాలిక సమస్య. ఈ వ్యాధితో బాధపడే వారు అనేక ఆరోగ్య సమస్యలను (హృదయ స్పందన రేటు, మానసిక స్థితి, శరీరంలో శక్తి స్థాయిలు, జీవక్రియలు, ఎముకల ఆరోగ్యం, గర్భధారణ, శరీర ఉష్ణోగ్రత, కొవ్వు నియంత్రణ) ఎదుర్కోవాల్సి ఉంటుంది. థైరాయిడ్ వ్యాధి అనేది లింగం, వయస్సుతో సంబంధం లేకుండా ఎవరికైనా రావొచ్చు. అయితే ఈ సమస్య మగవారి కంటే ఆడవారిలోనే దాదాపు రెండింతలు ఎక్కువగా కనిపిస్తుంది.

డిఎస్‌హెచ్‌తో నిర్ధారణ: థైరాయిడ్ గ్రంధి ముఖ్యంగా రెండు ప్రధాన హార్మోన్లను థైరాక్సిన్ (టి-4), ట్రైయోడోథైరోనిన్ (టి-3)ని తయారు చేస్తుంది. టి 3, టి 4 హార్మోన్లు అనేవి మన శరీరంలోని అవయవాల జీవక్రియలకు సంబంధించిన హార్మోన్లు. ఈ హార్మోన్లు శరీరంలోని ప్రతి కణాన్ని ప్రభావితం చేస్తాయి. టి3, టి 4 తయారీకి టిఎస్‌హెచ్ (థైరాయిడ్ స్టిములేటింగ్ హార్మోన్) అనేది అవసరం. ఎప్పుడైతే శరీరంలో టి 3, టి 4 తగ్గుతాయో, అప్పుడు వీటి ఉత్పత్తిని పెంచడానికి టిఎస్‌హెచ్ విడుదల అవుతుంది. ముఖ్యంగా థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ల స్థాయిని తెలుసుకోవడానికి టిఎస్‌హెచ్ పరీక్ష నిర్వహిస్తారు. టిఎస్‌హెచ్ సాధారణ స్థాయి పిఐయు/ ఎంల్ 0.35-5.50 సిఎల్ఐఎ వరకూ టిఎస్‌హెచ్ ఉంటుంది. 5.5 దాటితే టిఎస్‌హెచ్ స్థాయిని హైపోథైరాయిడ్‌గా పరిగణిస్తారు. అదేవిధంగా టిఎస్‌హెచ్ స్థాయి 0.4 ఎం యు/ ఎల్‌కంటే తక్కువగా ఉంటే హైపర్ థైరాయిడ్‌గా పరిగణిస్తారు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి: శరీరంలో థైరాయిడ్ హార్మోన్ అధికంగా ఉత్పత్తి అయినప్పుడు 'హైపర్ థైరాయిడిజం', అదేవిధంగా థైరాయిడ్ హార్మోన్ తక్కువ పరిమాణంలో ఉత్పత్తి అయినప్పుడు 'హైపోథైరాయిడిజం' సమస్యల భారిన పడతారు.

డాక్టర్‌ను సంప్రదించటం మేలు: థైరాయిడ్ గ్రంథిలో వాపు లేదా అసౌకర్యంగా ఉన్నట్లు అయితే వైద్యులను సంప్రదించడం చాలా అవసరం. ఒకవేళ రక్త పరీక్షలో బాగున్నప్పటికీ గొంతు ముందు భాగంలో గడ్డ లాగా, లేక వాపు లాగా ఉంటే, నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సలహా మేరకు వెంటనే గొంతు స్కాన్ చేయించడం వంటివి చేయాలి. అవసరమైతే ఆ వాపుకు (ఎఫ్ఎన్ఏసి) పరీక్ష వంటివి కూడా తప్పక చేయించాలి. కుటుంబంలో గాయిటర్ లాంటి థైరాయిడ్ జబ్బు ఉన్నవాళ్లు అతిగా ఫ్రైడ్, ప్రాసెస్డ్ ఫుడ్స్, సోయా ఉత్పత్తి ఆహారం, క్యాబేజీ తినడం వంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి. తీసుకోవాల్సిన జాగ్రత్తలు: ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి. తగినంతగా అయోడిన్, థైరాయిడ్ హార్మోన్‌ను కలిగి ఉండడం (థైరాయిడ్ హార్మోన్ సరిగ్గా ఉత్పత్తి కావడానికి అయోడిన్ ఎంతో అవసరం. ఆహారంలో అయోడిన్ తగినంత లేకపోతే థైరాయిడ్ హార్మోన్ అనేది అవసరమైనంత విడుదల కాదు, దీంతో థైరాయిడ్ గ్లాండ్ కూడా వాపుకు గురవుతుంది). థైరాయిడ్ స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుంది కావున ప్రొటీన్స్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. థైరాయిడ్ సమస్య ఉన్న వారు శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి. డాక్టర్ సూచనల మేరకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఒత్తిడి, ఆందోళనలను అదుపులో ఉంచుకోవాలి. వైద్యులు సిఫారసు చేసిన ట్యాబ్లెట్లను ప్రతి రోజూ క్రమం తప్పకుండా వేసుకోవాలి. థైరాయిడ్ టాబ్లెట్ వేసుకున్నాక ఇతర టాబ్లెట్స్ వేసుకోకూడదు. థైరాయిడ్ టాబ్లెట్లకు ఎండ తగలడం వలన కూడా వాటి ప్రభావం తగ్గిపోగలదు. కాబట్టి వాటిని ఎండ తగలని స్థలంలో పెట్టుకోవాలి.




# పేపర్ బ్యాగ్ తయారీతో భారీగా ఆదాయాలు

రోజులు మారుతున్నాయి, మారిన కాలానికి అనుగుణంగా వ్యాపార ఆలోచనల్లోనూ మార్పులు వస్తున్నాయి. మార్కెట్ అవసరాలతో పాటు, మార్కెట్లో ట్రెండీ బిజినెస్‌ను స్టార్ట్ చేయడం వల్ల భారీగా లాభాలు ఆర్జించవచ్చు. ప్రస్తుతం ప్రభుత్వాలు ప్లాస్టిక్స్ వినియోగాన్ని భారీగా తగ్గిస్తున్నాయి. ఇందులో భాగంగానే ప్లాస్టిక్ కవర్స్‌పై నిషేధం విధించారు. ఈ క్రమంలోనే పేపర్ బ్యాగ్‌లకు డిమాండ్ పెరుగుతోంది. చిన్న చిన్న దుకాణాలు మొదలు, పెద్ద పెద్ద షాపుల వరకు పేపర్ బ్యాగులను ఉపయోగిస్తున్నారు. ఈ పేపర్ బ్యాగుల తయారీ వ్యాపారాన్ని ప్రారంభిస్తే మంచి లాభాలు ఆర్జించవచ్చు. ఇంతకీ పేపర్ బ్యాగ్‌ల తయారీకి ఎంత ఖర్చు అవుతుంది.? లాభాలు ఎలా ఉంటాయన్న వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. సాధారణంగా పేపర్ బ్యాగ్ తయారీ పరిశ్రమను ప్రారంభించాలంటే ముఖ్యంగా మూడు మిషన్స్ కావాలి. వీటిలో ఒకటి.. పేపేర్ బ్యాగ్ మేకింగ్ మిషన్. ఇందులో విత్ ప్రింట్ కూడా ఉంటుంది. కస్టమర్స్ అవసరాలకు అనుగుణంగా ప్రింట్ చేయొచ్చు.

# సినిమా..

## పొలిటికల్ థ్రిల్లర్ భద్రకాళి



విజయ్ ఆంటోని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'భద్రకాళి'. అరుణ్‌ప్రభు దర్శకుడు. సర్వంత్ రామ్ క్రియేషన్స్ పతాకంపై రామాంజనేయులు జవ్వాజి నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ తెలుగులో విడుదల చేస్తున్నది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించామని, విజయ్ ఆంటోని పాత్ర కొత్త పంథాలో ఉంటుందని, అసాంఘిక శక్తులపై ఓ వ్యక్తి చేసే పోరాటమే ఈ చిత్ర ఇతివృత్తమని మేకర్స్ తెలిపారు. వాగై చంద్రశేఖర్, సునీల్ కృపలానీ, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విజయ్ ఆంటోని, దర్శకత్వం: అరుణ్‌ప్రభు.

## రంగస్థలం 2 .. సుకుమార్ రంగంలోకి



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ని సుకుమార్ పాన్ ఇండియా స్టార్ గా ఆవిష్కరించాడు. పుష్ప, పుష్ప 2 చిత్రాలతో బన్ని ఇంటర్నేషనల్ రేంజుకు ఎదిగాడు. పుష్పరాజ్ హవాకు ఇప్పుడు ఎదురే లేదు. అయితే అల్లు అర్జున్ తర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్‌తో సుక్కూ తన కమిట్ మెంట్ ని ఫుల్ ఫిల్ చేయాల్సి ఉంది. గతంలో చరణ్- సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కిన గోదావరి నేపథ్య చిత్రం-రంగస్థలం- బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన సంగతి తెలిసిందే. నటుడిగా రామ్ చరణ్ కి గొప్ప పేరు తెచ్చింది. అందుకే సుకుమార్ తదుపరి రంగస్థలం సీక్వెల్ పై దృష్టి సారించాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. పుష్ప 2 రిలీజైన తర్వాత సుకుమార్ చాలా గ్యాప్ తీసుకున్నాడు. ఫ్రెష్ ఐడియా కోసం అతడు చాలా కాలంగా వర్క్ చేస్తున్నాడు. అదే సమయంలో.. రంగస్థలం- సీక్వెల్ స్క్రిప్టును కూడా అతడి టీమ్ రెడీ చేస్తోందని కథనాలొస్తున్నాయి. విదేశాలలో ఫ్యామిలీ వెకేషన్ పూర్తి చేసుకున్న తర్వాత సుకుమార్ కొంత గ్యాప్ తీసుకుని తిరిగిస్క్రిప్టుపై దృష్టి సారించారని తెలిసింది. ఇటీవల స్క్రిప్ట్ పై పని జరుగుతోంది. బౌండ్‌స్క్రిప్ట్ రెడీ కాగానేచరణ్‌కి ఫైనల్ గా కథాంశాన్ని వినిపిస్తాడు. దుబాయ్ లో స్క్రిప్టు పనులు చేసేందుకు సుకుమార్ ఎంతో ఆసక్తిగా ఉన్నారని.. తదుపరి అతడు దుబాయ్ వెళతారని కూడా టాక్ వినిపిస్తోంది. రంగస్థలం సీక్వెల్ కి సుకుమార్ స్వయంగా దర్శకత్వం వహిస్తారు. ప్రతిష్ఠాత్మక మైత్రి మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మిస్తుంది. పుష్ప 2 తర్వాత మైత్రిలో తెరకెక్కే అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రమిదని కూడా తెలుస్తోంది.

## కియారా బికినీ సీన్స్ కోసం డిమాండ్స్..



బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ బికినీ సీన్స్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే. ఆమె ఫిమేల్ లీడ్ రోల్ లో నటించిన వార్ -2 మూవీ మరో రెండు రోజుల్లో విడుదల కానుంది. బీ టౌన్ స్టార్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను యష్ రాజ్ ఫిలింస్ బ్యానర్ పై ఆదిత్య చోప్రా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. YRF స్పై యూనివర్స్ లో భాగంగా రూపొందిస్తున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న మూవీ.. ఆగస్టు 14వ తేదీన విడుదల కానుంది. వరల్డ్ వైడ్ గా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ అవ్వనుంది. నవ్వులే నవ్వులు అయితే సినిమాలో కియారాబికినీలో సందడి చేయను న్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ విషయాన్ని మచ్చు చూపించారు మేకర్స్. దీంతో ఆ విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. యూత్‌ను తెగ ఆకట్టుకున్నాయి. నెవర్ బిఫోర్ అనేలా అమ్మడు బికినీ లోఉందని అంతా కొనియాడారు. ఎంతో మంది బ్యూటీలు బికినీలో కనపడినా... కియారా మాత్రం సూపర్ అని తెలిపారు. సిల్వర్ స్క్రీన్ పై చూసేందుకు ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. కియారా బికినీ సీన్స్ అయినా చూడడానికి మూవీకి వెళ్లాలని కొందరు ఫిక్స్ అయినట్లు ఇప్పటికే టాక్ వచ్చింది. అయితే వారికి సెన్సార్ బోర్డు చిన్నపాటి షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఓ సాంగ్ లో కియారా బికినీలో కనపడనుండగా.. కొన్ని సెన్సువల్ విజువల్స్ ను కట్ చేయాలని సెన్సార్ బోర్డు అధికారులు ఆదేశించినట్లు తెలిసింది. సగానికి సగం విజువల్స్ ను కట్ చేయమన్నారని.. దీంతో మేకర్స్ అందుకు అనుగుణంగా చర్యలు తీసుకున్నట్లు సమాచారం. తొమ్మిది సెకన్ల బికినీ సన్నివేశాన్ని తగ్గించినట్లు వినికిడి. దీంతో కియారా ఫ్యాన్స్ నిరాశ వ్యక్తం చేస్తున్నారు. తాము వెయిట్ చేస్తున్న విజువల్స్ ను కట్ చేస్తేఎలా అని క్వశ్చన్ చేస్తున్నారు. అదే సమయంలో ఆ తొమ్మిది సెకన్ల క్లిప్ ను మేకర్స్.. అఫిషియల్ అకౌంట్ ద్వారా యుట్యూబ్ లో అప్లోడ్ చేయాలని కోరుతున్నారు. తమ డిమాండ్ ను తప్పక నెరవేర్చాలని చెబుతున్నారు. సినిమా విడుదలకు ముందు 9 సెకన్ల సెన్సార్ చేసిన క్లిప్ ను పోస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరి వార్ 2 నిర్మాతలు ఆ డిమాండ్ కు తలొగ్గుతారా లేదా అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

## హైప్‌ను క్రియేట్ చేస్తున్న స్పిరిట్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రం 'స్పిరిట్'. ఈ మూవీ ఇంకా సెట్స్‌పైకి వెళ్లకముందే భారీ స్థాయిలో హైప్‌ను క్రియేట్ చేస్తోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై సందీప్ రెడ్డి స్వయంగా ఒక షాకింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఓ టీవీ కార్యక్రమంలో పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ.. స్పిరిట్ మూవీ షూటింగ్ త్వరలో మొదలవుతుందన్నారు. ఇప్పటికే బీజీఎం పనులు దాదాపు 70 శాతం పూర్తయ్యాయి. యానిమల్ -టైంలో మాదిరిగానే ముందుగా మ్యూజిక్ వర్క్ పూర్తిచేస్తే, సీన్ అవుట్‌పుట్ ఎలా వస్తుందో ముందే అర్థమవుతుంది. ఇది -టైమ్, ప్రొడక్షన్ బడ్జెట్ రెండింటినీ ఆదా చేస్తుంది అని అన్నారు. ఇక ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా నిజాయితీగలవాడు, కోపం లేకుండా పని చేసే వ్యక్తి. స్టార్ అన్న అహంకారం ఆయనలో ఏమాత్రం లేదు. నేను ఊహించిన దానికన్నా ఎక్కువగా ఆయన ఈ సినిమాకు సహకరిస్తున్నారు. త్వరలోనే సెట్స్‌పైకి వస్తాం అని అన్నారు. 'బాహుబలి 2' ఇంటర్వెల్ సీన్ చూసిన తర్వాత తనకు 'అర్జున్ రెడ్డి' విషయంలో భయం వేసిందని దర్శకుడు సందీప్ వంగా అన్నారు. రామ్ గోపాల్ వర్మ గురించి సందీప్ మాట్లాడుతూ.. ఆయన ఎన్నో విషయాల్లో నాకు గురువు. ఆయన చిత్రాలు చూసి తెలియని విషయాలు నేర్చుకున్నా. 'సత్య' సినిమా 50, 60 సార్లు చూశాను. అది చూసే ఎడిటింగ్ నేర్చుకున్నా అని చెప్పారు. నేను ఇప్పటి వరకూ చూసిన సినిమాల్లో 'బాహుబలి 2' ఇంటర్వెల్ హైలైట్. దానికి మించిన ఇంటర్వెల్ సీన్ ఇప్పటి వరకూ లేదు. అది చూసి నా స్టూడియోకు వచ్చి 'అర్జున్ రెడ్డి' ఇంటర్వెల్ సీన్ చూశాను. ప్రేక్షకులకు నచ్చుతుందా లేదా అని ఒక్క నిమిషం భయం వేసింది. ఇంటర్వెల్ కూడా గొప్పగా ఉండాలని రాజమౌళి నిరూపించారు. 'అర్జున్‌రెడ్డి' -ట్రైలర్ విడుదలయ్యాక ప్రేక్షకుల స్పందన చూసి నాకు ధైర్యం వచ్చిందని చెప్పారు. ఇక 'స్పిరిట్' సినిమాలో ప్రభాస్ రెండు విభిన్న పాత్రల్లో కనిపించ నున్నారని సమాచారం. ఇందులో ఒక పాత్ర పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ కాగా, రెండోది ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌లో మాఫియా డాన్. ఈ మాస్ మిక్స్ క్యారెక్టర్స్‌తో సినిమా హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందనుంది. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' వంటి హిట్స్ ఇచ్చిన సందీప్ నుంచి ఇది మరో బిగ్ బ్లాక్ బస్టర్ అవుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.

ప్రస్తుతం ప్రభాస్ ఇతర సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. మారుతి దర్శకత్వంలో చేస్తున్న ది రాజా సాబ్ చిత్రం 2026 సంక్రాంతికి రిలీజ్ కానుంది. మరోవైపు ఫౌజీ (హను రాఘవపూడి డైరెక్షన్‌లో) చిత్ర షూటింగ్ శరవేగంగా సాగుతోంది. 'స్పిరిట్' కోసం సందీప్ రెడ్డి పెట్టిన కండిషన్ ప్రకారం, ప్రాజెక్ట్ ప్రారంభమైన తర్వాత ప్రభాస్ వేరే సినిమా చేయకూడదు. ప్రభాస్ దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు- సమాచారం. అందుకే షూటింగ్ షెడ్యూల్స్ అందుకు అనుగుణంగా ప్లాన్ చేస్తున్నారు.

## బిగ్ బాస్ హౌజ్‌లోకి వెళ్లాలంటే పెద్ద అగ్ని పరీక్షే..




బుల్లితెర ప్రేక్షకులని ఎంతగానో అలరిస్తున్న బిగ్ రియాలిటీ షో బిగ్ బాస్ కార్యక్రమం తెలుగులో సక్సెస్ ఫుల్‌గా ఎనిమిది సీజన్స్ పూర్తి చేసుకుంది. ఇప్పుడు తొమ్మిదో సీజన్ కోసం సిద్ధమైంది. అయితే ప్రతి సీజన్‌లో కూడా కొత్తదనం చూపించేందుకు ట్రై చేసే బిగ్ బాస్ టీం, ఈ సారి ప్రేక్షకుల్ని మరింత ఎంటర్‌టైన్ చేసేందుకు సరికొత్త కాన్సెప్ట్ ని తీసుకువచ్చింది. అదే "అగ్నిపరీక్ష". ఇప్పటికే 18 వేల మందికిపైగా సామాన్యుల నుండి దరఖాస్తులు వచ్చాయి.

వారి నుండి కేవలం 42 మందిని సెలెక్ట్ చేశారు.

అయితే.. అసలు ట్విస్టు ఏంటంటే.. ఈ 42 మందిలో చివరికి కేవలం ఐదుగురికే మాత్రమే బిగ్ బాస్ సీజన్ 9 హౌస్‌లోకి ఎంట్రీ లభిస్తుంది. ఈ ఐదుగురు ఎవరనే దాన్ని తేల్చే కీలక బాధ్యత మాత్రం బిగ్ బాస్ హిస్టరీలో మైలురాళ్లుగా నిలిచిన ముగ్గురు టప్ కంటెస్టెంట్స్ చేతుల్లో ఉంది .వారే అభిజిత్ , బిందు మాధవి,నవదీప్.


గత నాలుగు రోజులుగా అగ్నిపరీక్ష షూటింగ్ జరుగుతుండగా, ఆ సిరీస్‌కు సంబంధించి ఒక చిన్న వీడియో లీక్ కావడం, వెంటనే అధికారిక ప్రోమో రిలీజ్ కావడం ఈ కాన్సెప్ట్ పై ఆసక్తిని రెట్టింపు చేసింది. ప్రోమోలో యాంకర్ శ్రీముఖి ఎంట్రీ ఇచ్చి ఇదే మీ స్పాట్‌లైట్. ఇదే మీ ఎంట్రీ టికెట్. కానీ ఇది అంత తేలిక కాదు," అంటూ వార్నింగ్ ఇస్తుంది. తర్వాత మైండ్ గేమ్స్ కి మాస్టర్ అనబడే అభిజిత్ ఎంట్రీ ఇస్తూ ..నేను మైండ్ గేమ్ ఆడతానని మీకందరికీ తెలుసు. కానీ ఈసారి మైండ్ బ్లాక్ అవ్వ డానికి సిద్ధంగా ఉండండి అని చెబుతాడు. ఇక బిగ్ బాస్ ఓటీటీ విన్నర్ బిందు మాధవి తన స్టైల్లో.. మాస్క్ అంటేనే ఫేక్.

నా ముందు ఉండేది రెండే ఆప్షన్స్, బ్లాకా?, వైటా? ఈ అగ్నిపరీక్ష అదే తేల్చేద్దాం అంటూ డేరింగ్ స్టేట్‌మెంట్ ఇస్తుంది. చివరగా, సీజన్ 1లో ఫుల్ ఎంటర్టైన్మెంట్ ఇచ్చిన నవదీప్ కూడా ఎంట్రీ ఇస్తూ .. సీరియస్ అయిపోకండి. ఎంటర్టైన్మెంట్ ఉండదని అనుకుంటున్నారా? నేను ఉ న్నాను కదా! ఈ అగ్నిపరీక్షలో మీ స్ట్రెస్ ఎలా తగ్గించాలో,

వాళ్లదేలా పెంచాలో చూస్తాను అని కాస్త హ్యూమర్ అద్దుతాడు. చివరి షాట్‌లోఈ ముగ్గురు శ్రీముఖితో కలసి స్క్రీన్ పై కనిపిస్తారు. వీళ్ల వెనుక 42 మంది కొత్త కంటెస్టెంట్స్ కనిపిస్తారు. ఈ 42 మందిలో చివరికి ఎవరు ఐదుగురు ఫైనల్ ఎంట్రీ పొందుతారు? ఈ అగ్నిపరీక్ష ఎలాంటి ఎమోషన్స్, డ్రామా, గేమ్స్ తో నడుస్తుంది? ఈ అన్ని ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే ఆగస్ట్ 22 వరకు వేచి చూడాల్సిందే. జియో సినిమా, హాట్‌స్టార్ లో మాత్రమే ఈ అగ్నిపరీక్ష సిరీస్ స్ట్రీమ్ కానుంది.

## మరో ప్రాజెక్ట్‌కు అల్లరి నరేశ్ శ్రీకారం

ఒకవైపు ఆల్కాహాల్ సినిమాను విడుదలకు సిద్ధం చేస్తునే మరో కొత్త సినిమాను ప్రారంభించాడు అల్లరి నటుడు నరేష్. తన కెరీర్‌లో 65వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్ నేడు పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. ఈ చిత్రం పౌరాణిక హాస్యభరిత కథాంశంతో రూపొందుతున్నట్లు- చిత్ర బృందం తెలిపింది. ఈ సినిమా ప్రారంభోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరుకాగా.. యువ నటు-డు అక్కినేని నాగ చైతన్య క్లాప్ కొట్టాడు. దర్శకుడు బాబీ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. తొలి షాట్‌కి దర్శకుడు వి.ఐ. ఆనంద్ దర్శకత్వం వహించారు. దర్శకులు వశిష్ట, విజయ్ కుమార్, మరియు రామ్ అబ్బరాజు స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ చిత్రానికి చంద్రమోహన్ సి దర్శకుడు కాగా, హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దంమరియు అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై లెమన్ ప్రసాద్ సంయుక్తంగా




నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడిగా చైతన్ భరద్వాజ్, ఎడిటర్‌గా ఛోటా కె. ప్రసాద్ వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రంలో అల్లరి నరేష్ సరికొత్త పాత్రలో కనిపించనున్నట్లు- సమాచారం.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215